జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## నల్లగొండ
## సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
మంగళవారం | 14 | జనవరి | 2025 ◆ పేజీలు : 8



## జిల్లా ప్రజలకు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు

### జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్



*నల్గొండ జనవరి 13, (ప్రజా జ్యోతి)*

జిల్లాలో ప్రజలందరికి ప్రశాంతతను, ఆనందాన్ని మరియు విజయాన్ని అందించాలని కోరుకుంటూ నల్లగొండ జిల్లా పోలీస్ శాఖ తరుపున జిల్లా ఎస్పి సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తూ ప్రశాంత వాతావరణంలో అందరూ కలిసి మెలిసి సంతోషంతో ఉత్సవాలు జరుపుకోవాలి అని కోరారు. ఎవరు కూడా ఇతరులకు హాని కలిగించకుండా ఉత్సవాలు నిర్వహించుకోవాలని అన్నారు. ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరిగిందనీ, దూర ప్రాంతాలకు ప్రయాణాలు చేసే వారు ప్రమాదాల చోటు చేసుకోకుండా జాగ్రత్తగా గమ్యాన్ని

మిగతా 2 లో...



2 లో..

## రిపబ్లిక్‌డే కానునగా...
# సంక్షేమ పథకాలకు శ్రీకారం

- రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ పథకం, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు
- సాగు భూములకే ఇక రైతు భరోసా
- 16 నుంచి గ్రామాల వారీగా క్షేత్రస్థాయి సర్వే
- 21 నుంచి 24 వరకు గ్రామసభల్లో లబ్ధిదారుల ఎంపిక
- రేషన్ కార్డుల దరఖాస్తులపై వడపోత
- కలెక్టర్లకే పథకాల అమలు, విద్యార్థుల బాధ్యత

సంక్రాంతి పండగ వేళ నాలుగు సంక్షేమ పథకాల అమలుకు రాష్ట్రప్రభుత్వం శ్రీకారం చుట్టనుంది. గత ఏడాది కాలంగా ఊరిస్తున్న రైతు భరోసాతో పాటు రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు భూమిలేని రైతు కూలీలకు ఆత్మీయ భరోసా పథకాలను రిపబ్లిక్ డే వేడుకల రోజునే శ్రీకారం చుట్టనున్నారు. గూగుల్ మీట్ ద్వారా సమీక్షించి కొత్త పథకాల రూపకల్పనపై మార్గదర్శకాలను ప్రభుత్వం జారీ చేసింది. ఈపథకాల అర్హులైన పేద ప్రజలకు ఈ సంక్షేమ పథకాలను అందించేలా ప్రభుత్వం కసరత్తు ప్రారంభించింది.

◆ నల్లగొండ ప్రతినిధి, ప్రజాజ్యోతి

## భోగ భాగ్యాలతో రాష్ట్రం సుభిక్షంగా వెలుగొందాలి

–రాష్ట్ర ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



*హుజూర్ నగర్ జనవరి 13 (ప్రజా జ్యోతి)*

భోగ బాగ్యాలతో రాష్ట్రం సుభిక్షంగా వెలుగొందాలని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆకాంక్షించారు. సంక్రాంతి పర్వదినోత్సవాన్ని పురస్కరించుకుని ఆయన రాష్ట్ర ప్రజలకు ఒక ప్రకటనలో శుభాకాంక్షలు తెలిపారు. కుల, మతాలకు అతీతంగా సమస్త రాష్ట్ర ప్రజలు సంక్రాంతి పర్వదినాన్ని ఘనంగా జరుపుకోవాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పిలుపునిచ్చారు. రాష్ట్రానికి వెన్నెముకగా నిలిచిన రైతాంగానికి రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న చేయూతతో ముందెన్నడూ లేని రీతిలో ధాన్యం దిగుబడి సాధించడం సంవత్సర కాలంలో ప్రభుత్వం సాధించిన అభివృద్ధికి ప్రతీకగా ఆయన అభివర్ణించారు. ఇది రైతునామ సంవత్సరమని రాష్ట్ర ప్రభుత్వం రైతుపక్షపాతి అని చెప్పడానికి యావత్ భారత దేశంలోనే తెలంగాణా రైతాంగం కనీవినీ ఎరుగని రీతిలో 153 లక్షల

మిగతా 2 లో...

## రాష్ట్ర ప్రజలకు భోగి, సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు

### మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి



*నల్గొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి:*

రాష్ట్ర ప్రజలకు, ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగువారందరికి సంక్రాంతి పండగ సందర్భంగా రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీశాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. భోగి, సంక్రాంతి,



పాల్గొన్న మంత్రి కోమటిరెడ్డి, జిల్లా కలెక్టర్ దంపతులు

## రామాలయంలో...
# ఘనంగా గోదాదేవి కళ్యాణం

*నల్గొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి:*

భోగి సందర్భంగా నల్గొండ జిల్లా కేంద్రంలోని రామాలయంలో నిర్వహించిన గోదాదేవి కళ్యాణంలో రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి దంపతులు, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకుముందు రాష్ట్ర మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి, రెవెన్యూ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి హెలికాప్టర్ ద్వారా ఎన్జీ కళాశాల మైదానానికి చేరుకోగా జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి వారికి పుష్పగుచ్చాలని ఇచ్చి స్వాగతం పలికారు. నల్గొండ ఆర్డీవో వై. అశోక్ రెడ్డి, తహసిల్దార్ శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.



జిల్లాకు వచ్చిన మంత్రులకు స్వాగతం పలికిన కలెక్టర్

## జిల్లా ప్రజలకు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు

(మొదటి పేజీ తరువాయి...)

చేరుకోవాలని సూచించారు. ఎవరు కూడా రహదారుల వెంట వాహనాలు నిలపరాదని తెలిపారు.అలాగే సంక్రాంతి ముగ్గులు వేసే సమయంలో మహిళలు అప్రమత్తంగా ఉండాలి, అపరిచితులు అడ్రస్ అడుగుతూ, మాట కలుపుతూ మెడలో నుండి ఆభరణాలు దొంగలించే అవకాశం ఉన్నది కావున మహిళలు, యువతులు జాగ్రత్తగా ఉండాలి అని కోరారు. అనుమానిత వ్యక్తులు కనిపిస్తే స్థానిక పోలీసులకు, డయల్ 100 కు సమాచారం ఇవ్వాలి అని కోరారు. దూరప్రాంతాలకు వెళ్ళేవారు ఇంటికి భద్రంగా తాళం వేయాలి, పొరుగు వారికి, స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలి, విలువైన వస్తువులు ఆభరణాలు నగదు భద్రపరచుకోవాలి అని కోరారు. సీసీటీవీ కెమెరాలు ఉంటే మొబైల్ కు అనుసందానం చేసుకోవాలని కోరారు.

## భోగ భాగ్యాలతో రాష్ట్రం సుభిక్షంగా వెలుగొందాలి

(మొదటి పేజీ తరువాయి...)

మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి సాధించడం అద్దం పడుతుందన్నారు. రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేసేందుకు గాను గడిచిన ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిన ప్రాజెక్టల నిర్మాణాలను ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేసేందుకు గాను బృహత్ ప్రణాళికలు రూపొందించుకున్నామన్నారు. అభివృద్ధికి విద్యనే తొలిమెట్టు అని గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం 5,000 కోట్ల అంచనా వ్యయంతో అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన పాఠశాలలు నెలకొల్పుతున్నట్లు ఆయన వెల్లడించారు. విద్యార్థుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకున్న ప్రభుత్వం కామన్ డైట్ ప్రవేశ పెట్టడంతో పాటు ఏక కాలంలో 40% డైట్ చార్జీలు, 200% కాస్మొటిక్ చార్జీలు పెంచిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు. అంతే గాకుండా రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ వసతిగృహాలలో ఉంటూ విద్య నభ్యసిస్తున్న విద్యార్థులకు ఇకపై సన్న బియ్యం అన్నం వడ్డించ బోతున్నట్లు ఆయన తెలిపారు.అంతే గాకుండా రాష్ట్ర వ్యాప్తంగా అర్హులైన నిరుపేదలందరికి తెల్ల రేషన్ కార్డులు మంజూరు చెయ్యడంతో పాటు తెల్ల రేషన్ కార్డుదారులందరికి సన్నబియ్యం పంపిణీ చేయనున్నట్లు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటించారు. పౌర సరఫరాల శాఖలో తెచ్చిన అనేక సంస్కరణలు అద్భుతమైన ఫలితాలు ఇచ్చాయని,గడిచిన దశాబ్దకాలంగా భ్రష్టు పట్టిపోయిన నీటిపారుదల రంగాన్ని ఇప్పుడిప్పుడే గాడిలో పెడుతున్నామన్నారు.ఇదంతా రాష్ట్రసర్వోముఖాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న కృషి అని ఇందులో రాష్ట్ర ప్రజలు భాగస్వామ్యం అయి ఇతోధికంగా తోడ్పాటునందించాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు పిలుపునిచ్చారు.

## రాష్ట్ర ప్రజలకు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు

(మొదటి పేజీ తరువాయి...)

కనుమ పండుగలను ప్రతీ ఒక్కరు భక్తిశ్రద్ధలతో, కుటుంబ సమేతంగా జరుపుకోవాలని ఆయన పిలుపునిచ్చారు..మన దగ్గర ఉన్నదాన్ని నలుగురితో పంచుకోవడమే అసలైన సంక్రాంతి పండగ పరమార్ధమని గుర్తు చేసిన మంత్రి.తెలంగాణలో అమలవుతున్న సంక్షేమం, సుపరిపాలన ప్రగతిపథంలో ముందుకు సాగుతున్న తరుణంలో.. ప్రజలంతా స్వేచ్ఛా సౌభాగ్యాలతో సంబురంగా సంక్రాంతిని జరుపుకోవాలని మంత్రి ఆకాంక్షించారు. ఈ సంక్రాంతి పండగ తెలంగాణ బిడ్డల జీవితాల్లో కొత్త వెలుగులను ప్రసాదించాలని ఆకాంక్షించిన మంత్రి.. ప్రజాస్వామ్యబద్ధంగా సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్న ప్రజాప్రభుత్వానికి దేవుడి ఆశీస్సులు సంపూర్ణంగా ఉండాలని కోరుకుంటున్నట్లు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు.

## చెదరని గుర్తులు.. మధుర జ్ఞాపకాలు

### 19 వసంతాల తర్వాత కలిసిన పూర్వ విద్యార్థులు



*నల్గొండ, జనవరి 13 (ప్రజాజ్యోతి)*

నల్లగొండ జిల్లా నిడమనూరు మండలం ముకుందాపురం పట్టణం లో శాంతి నికేతన్ గురుకుల ఉన్నత పాఠశాల లో 2005-2006 సంవత్సరం లో 10వ తరగతి పూర్తి చేసుకున్న పూర్వ విద్యార్థులు సోమవారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. విద్యార్థులు అందరూ కలిసి చిన్ననాటి జ్ఞాపకాలను అనుభవాలు గుర్తుకు తెచ్చుకున్నారు. తమకి విద్యను బోధించిన గురువులకు శాలువులతో సన్మానం చేసి ఉపాధ్యాయుల ఆశీర్వాదం తీసుకున్నారు. విద్యార్థులు 19 సంవత్సరాల తర్వాత అందరూ ఇలా కలవడం చాలా సంతోషంగా ఉందని ఉపాధ్యాయులు పేర్కొన్నారు. అన్నపూర్ణ, అనిత, సుధాకర్ రెడ్డి, రాజు, ప్రభాకర్ రెడ్డి, నాగిరెడ్డి, శ్రీను, రవి లు కార్యక్రమ ఆర్గనైజర్లుగా వ్యవహరించిన ఈ కార్యక్రమం లో పాఠశాల డైరెక్టర్ బాసిరెడ్డి అక్కిరెడ్డి, డాక్టర్ కనకాల్ రెడ్డి, ఉపాధ్యాయులు మోహన్ రెడ్డి, మౌలానా, దామోదర్, వెంకట్ రెడ్డి, లక్ష్మారెడ్డి, చారి, కృష్ణయ్య, లక్షి , పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రిపబ్లిక్ డే కానుకగా...

# "సంక్షేమ పథకాలకు" శ్రీకారం

*నల్గొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి:*

ఏళ్ల తరబడి రేషన్ కార్డుల కోసం ఎదురు చూస్తున్న వారికి కొత్త ఆహార భద్రత కార్డులు (రేషన్ కార్డులు) ఇళ్లు లేని లబ్దిదారుల కోసం ఇందిరమ్మ ఇళ్లు, పంట సాయం పెట్టుబడి కోసం రూ 12 వేల చొప్పున రైతు భరోసా, భూమిలేని వ్యవసాయ కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలను ప్రారంభించనున్నారు. జిల్లా అధికారులు ఇప్పటికే సర్కారు నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం పది రోజుల పాటు పథకాల అమలు, కార్యాచరణపై దృష్టిసారించారు.

### సాగు చేసే రైతులకే ఇక భరోసా...

గత ప్రభుత్వ హయంలో అమలు చేసిన రైతుబంధు పథకంలో మార్పులు చేస్తూ మార్గదర్శకాలు జారీ అయ్యాయి. గత ప్రభుత్వం రూ. 10వేల పెట్టుబడి సాయం అందించగా తాము అధికారం లోకి వస్తే ఎకరానికి 15వేలు ఇస్తామని కాంగ్రెస్ పార్టీ తమ మెనిఫెస్టోలో ప్రకటించింది. అయితే నిధుల కొరత వల్ల రైతుబంధు పేరును మార్చి రైతు భరోసా కింద ఎకరానికి రూ.12 వేలు అందించాలని ముఖ్యమంత్రి నిర్ణయం తీసుకున్నారు. సాగుకు యోగ్యమయ్యే భూములకు మాత్రమే పంట పెట్టుబడి సాయం అందనుంది. రాళ్లు, రప్పలు, గుట్టలు రోడ్ల నిర్మాణంలో కోల్పోయిన భూములు, మైనింగ్ లో ఉన్న భూములు, నాలా కన్వర్షన్ భూములకు, రియల్ వెంచర్లకు, పరిశ్రమలకు తీసుకున్న భూములకు సంబంధించి రైతు భరోసా వర్తించదని ప్రభుత్వం జారీ చేసిన జీవోలో స్పష్టంగా పేర్కొంది. మూడు, నాలుగు గ్రామాలను కలిపి ఒక రెవెన్యూ స్థాయి క్లస్టర్ విభజించి మండల ప్రత్యేకాధికారుల పర్యవేక్షణలో రైతు భరోసా పథకాన్ని రైతులకు అందించనున్నారు. యోగ్యం కాని భూముల వివరాలను పారదర్శకంగా గ్రామసభల్లో ప్రదర్శించనున్నారు. ఈ నెల 14, 15 తేదీల్లో భూముల వివరాలను జాగ్రత్తగా సేకరించి, ఈనెల 16 నుంచి 20 వరకు రెవెన్యూ గ్రామాల వారిగా ఎఇఓలు, ఆర్ ఐలు టీంలుగా ఏర్పడి భూముల వివరాలను ధ్రువీకరిస్తారు. దీంతో పంట పెట్టుబడి సాయం కోసం ఎదురు చూస్తున్న రైతుల్లో ఆనందం వెల్లివిరిసింది.

### వ్యవసాయ కూలీలకు ఇక రూ. 12వేల ఆత్మీయ భరోసా...

ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద జనవరి 26 నుండే భూమిలేని వ్యవసాయ కూలీ కుటుంబాలకు రూ. 6వేల చొప్పున రెండువిడతలుగా రూ.12వేలు నగదు సాయం అందించనున్నారు. ఉపాధిహామి పథకం డిఆర్డిఎలో కనీసం 20రోజుల ఉపాధిహామి పనిదినాలు పూర్తి చేసుకున్న వారికి ఈపథకం వర్తించనుంది. జిల్లావ్యాప్తంగా 3లక్షల 56వేల 242 జాబ్ కార్డులుండగా 7 లక్షల 69వేల 303 మంది కూలీలు ఉపాధి కూలీలుగా రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. అయితే 2023 - 24 సంవత్సరానికి 173976 కుటుంబాలు, 289278 మంది కూలీలు పనిచేశారు. వీరిలో భూమి లేని కూలీలకు ఆత్మీయ భరోసా పథకం వర్తించనుంది.

### రేషన్ కార్డుల కోసం ఎదురుచూపు..

ఏళ్ల తరబడి రేషన్ కార్డుల కోసం ఎదురు చూస్తున్న దరఖాస్తు దారుల ఆశలు ఫలించనున్నాయి. కొత్త ఆహార భద్రత కార్డులపేరిట దరఖాస్తు చేసుకున్న రేషన్ కార్డుల్లో అర్హులైన వారిని గుర్తించి కొత్త రేషన్ కార్డులు అందించనున్నారు. నల్గొండ జిల్లాలో 465998 రేషన్ కార్డులు ఉండగా.. ప్రజాపాలనలో జిల్లాలో 28 వేలకు మంది పైనే దరఖాస్తు చేసుకోగా ఈ దరఖాస్తులపై సర్వే కూడ పూర్తి చేశారు. పంచాయతీ కార్యదర్శులు, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు వచ్చిన దరఖాస్తులపై వడపోసి భూములు వారి వార్షికాదాయం. ఫీల్డ్ వెరిఫికేషన్ ఫారంలో కుటుంబ వివరాలను పరిశీలించి అర్హులైన లబ్దిదారుల జాబితాను గ్రామ వార్డుసభల్లో ప్రదర్శించనున్నారు. వీటిని ఆమోదించిన తర్వాతే ఈనెల 26న కొత్త రేషన్ కార్డులు అందించనున్నారు.

### ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద మార్గదర్శకాలు రెడీ...

ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద జీవో నెంబర్ 7 ప్రకారం దారిద్ర్య రేఖకు దిగువన ఉన్నవారికి ఇళ్లు మంజూరు చేయనున్నారు. ఇళ్లు లేని వారు, పూరి గుడిసెలో ఉన్నవారు. అద్దె ఇళ్లలో ఉంటున్న వారు, ఇంటి నిర్మాణానికి స్థలం ఉన్న వారు మాత్రమే ఈపథకానికి అర్హులని ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ చేసింది. ఈనెల 18లోగా ఎంపీడీఓలు, మున్సిపల్ కమిషనర్ లాగిన్ లో లోటుపాట్లు సవరించేలా ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఒక కుటుంబానికి ఒకటే ఇల్లు కేటాయించేలా ఎఐ, జిఓ ట్యాగింగ్ ద్వారా వివరాలు నమోదు చేయనున్నారు. గ్రామసభల నిర్వహణ, యాక్షన్ ప్లాన్ తయారు చేసేందుకు ఆర్ఐ, ఎఇఓ, పంచాయతీ కార్యదర్శి బృందాలకు బాధ్యతలను అప్పగించారు. జిల్లా కలెక్టర్లకు ఈ నాలుగు సంక్షేమ పథకాలకు సంబంధించి ఫిర్యాదులు, పథకాల అమలుకు పూర్తి బాధ్యత అప్పగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

కొత్త పథకాల ప్రకటనతో లబ్దిదారుల్లో కొత్త ఆశలు చిగురిస్తున్నాయి.

### పూర్తయిన రివ్యూ సమావేశం...

నల్లగొండ జిల్లాలో పథకాలకు సంబంధించిన రివ్యూ సమావేశం జిల్లా ఇన్చార్జి మంత్రి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, నల్గొండ జిల్లా మంత్రి, రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం జిల్లా కలెక్టరేట్ లోని ఉదయాదిత్య భవన్ లో ఉమ్మడి నల్లగొండ జిల్లా శాసనసభ్యులు, ప్రజా ప్రతినిధులు, జిల్లాల కలెక్టర్లు, సంబంధిత శాఖల అధికారుల తో రివ్యూ సమావేశాన్ని ఏర్పాటు చేసి అధికారులకు దిశా నిర్దేశం చేశారు. పథకాల అమలుకు కావలసిన చర్యలను చేపట్టాలని ఆదేశించారు.

## అనుబంధాల మాలిక.. సంక్రాంతి వేడుక

### జిల్లా వ్యాప్తంగా ఘనంగా భోగి పండుగ వేడుకలు

### పుణ్య గతులు సిద్దింపజేయాలని అగ్నిదేవుని వేడుకున్న ప్రజలు



*నల్గొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి:*

ఆకుపచ్చని మామిడి తోరణాలు, ముంగిట్లో ముగ్గులు, అందమైన గొబ్బెమ్మలు.. ఇంటికి తరలివచ్చిన ధాన్యం రాశులతో సంక్షాంతి పండుగ తెలుగింటి సంస్కృతిని ప్రతిబింబించింది. మూడురోజుల వేడుకలో తొలిరోజు సోమవారం భోగ భాగ్యాలని ఇచ్చే బోగి పండుగను జిల్లా అంతట ప్రజలు ఘనంగా జరుపుకొన్నారు. చిన్న, పెద్ద తారతమ్యం లేకుండా తెల్లవారుజామునే లేచి ముందు సంప్రదాయ బద్ధంగా బోగి మంటలు వేశారు. పాత చీపుర్లు, తట్టలు, విరిగిపోయిన బల్లలు, తదితర పాత వస్తువులను మంటల్లో వేసి శరీరాన్ని వెచ్చబర్చుకున్నారు. చెడు కర్మలు తొలగించి పుణ్య గతులు సిద్దింపజేయాలని అగ్నిదేవుని సాక్షిగా వేడుకున్నారు. ముత్తైదువులు చిన్నారులపై భోగి పండ్లు (రేగుపండ్లు, బంతిపూలు, చామంతి, గులాబి, రూపాయి నానేలు) పోసి ఆశీర్వదించారు. పాలపొంగులు పొంగిస్తూ తీపి పదార్థాలతో సంతోషాలు పంచుకున్నారు. మంగళవారం సరదాల సంక్రాంతి, బుధవారం కమ్మని విందుతో కనుమను ఆస్వాదించనున్నారు. ఆటల పోటీలతో సంతోషంగా గడపనున్నారు.



## గిరిజన ఆదివాసి సమ్మేళన మహాసభ ను జయప్రదం చేయండి

### గిరిజన ప్రజా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు రమావత్ దినేష్ నాయక్

*నలొండ, ప్రజా జ్యోతి ప్రతినిధి:*



ఈనెల 19వ తేదీన గిరిజన, ఆదివాసి సమ్మేళన సభను విజయవాడ వేదికగా నిర్వహిస్తున్నట్లు గిరిజన ప్రజా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు రమావత్ దినేష్ నాయక్ తెలిపారు. సోమవారం నల్లగొండ జిల్లా కేంద్రంలో గోడపత్రికలు, కరపత్రాలను ఆవిష్కరించారు. అనంతరం రమావత్ దినేష్ నాయక్ మాట్లాడుతూ అట్టడుగున నివసిస్తున్న గిరిజనులంతా ఏకమై ఐక్యమత్యంతో ఉండి సంకటితం కావాలన్నారు. మన హక్కులను కాపాడుకునేందుకు మనమే ఉద్యమించాలని పిలుపునిచ్చారు. గిరిజన ప్రజా సమాఖ్య, గిరిజన విద్యార్థి సమాఖ్య జాతీయ కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 19వ తేదీన విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో నిర్వహించే గిరిజన ఆదివాసి సమ్మేళన సభ జయప్రదం చేయాలని ఆయన గిరిజనులకు పిలుపునిచ్చారు. ఈ సభకు ముఖ్యఅతిథిగా భారత మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు, జాతీయ ఎస్టి కమిషన్ మెంబర్ హుస్సేన్ నాయక్, ఏపీ రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ డాక్టర్ డివిజి శంకర్ రావు, సభ్యులు వడిత్యా శంకర్ నాయక్, కేరళ ఐజి లక్ష్మణ్ నాయక్, మాజీ ఎంపీ సీతారాం నాయక్, ప్రముఖ నేతలు హాజరవుతున్నారన్నారు. అదేవిధంగా గిరిజన సంస్కృతి సంప్రదాయాలతో గిరిజన కళాబృందం చే సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయన్నారు. గిరిజన ప్రజల జీవన ప్రమాణం స్థాయిని పెంచే లక్ష్యంతో గిరిజనుల ఆత్మగౌరావానికై జరిగే గిరిజన ఆదివాసి సమ్మేళన సభకు వేలాదిగా గిరిజన ఆదివాసిలు తరలివచ్చి జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిపిఎస్ జిల్లా అధ్యక్షులు రమావత్ సర్దార్ నాయక్, రాష్ట్ర నాయకులు జటావత్ వెంకటేష్ నాయక్, దిరావత్ రమేష్ నాయక్, జటావత్ భూరో నాయక్, గోలియా నాయక్, జటావత్ భరత్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు బీమా చెక్కును అందించిన ఎమ్మెల్యే మందుల సామెల్

**అడ్డగూడూర్ జనవరి 13 (ప్రజాజ్యోతి)**



అడ్డగూడూరు మండలం కోటమర్తి గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన యువ రైతు చల్ల సోమేశ్ కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వంచే మంజూరైన రైతు జీవిత భీమా చెక్కును సోమవారం రోజున తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ చేతుల మీదుగా మృతుడి భార్య సుభద్రకు అందజేశారు.కాంగ్రెస్ప్రభుత్వంరైతులకుఎల్లవేళలా అండగా ఉంటుందని అన్నారు. కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు చిత్తలూరి సోమయ్య గౌడ్,జిల్లా నాయకులు పాశం సత్యనారాయణ, మాజీ సర్పంచ్ చిప్పలపల్లిబాలు,సింగిల్ విండో డైరెక్టర్ వేముల భిక్షం గౌడ్,గూడ శ్రీనివాస్ గౌడ్, తోట వెంకన్న,శీల వెంకన్న,చంద్రమౌళి,చిప్పలపల్లి గిరిబాబు,ముద్రబోయిన లచ్చయ్య,లింగయ్య,మందుల బిక్షం,మందుల యాదగిరి,సోమనర్సయ్య పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

**కోదాడ టౌన్, జనవరి 13 (ప్రజాజ్యోతి):**



నియోజకవర్గప్రెస్క్లబ్ అధ్యక్షుడిగా ఎన్నుకున్నందుకు సూర్యాపేట జిల్లా టియుడబ్ల్యూజే 143 యూనియన్ అధ్యక్షులు వజ్జే వీరయ్య, జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కారింగుల అంజన్ గౌడ్ కు ధన్యవాదాలు.. కోదాడ నియోజకవర్గ వ్యాప్తంగా జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషిచేస్తానని నియోజకవర్గ నూతన ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కొలచలం నరేష్ అన్నారు. సోమవారం ఆయనమాట్లాడుతూ...కోదాడ నియోజకవర్గ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడుగా కొలిచలం నరేష్ ను నియమించినందుకు సూర్యాపేట జిల్లా టియుడబ్ల్యూజే 143 యూనియన్ అధ్యక్షులు వజ్జే వీరయ్య, జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కారింగుల అంజన్ గౌడ్ కు ఆయన ధన్యవాదాలు తెలియజేశారు. యూనియన్ జిల్లా నాయకుల ఆదేశాలతో ఏ కార్యక్రమానికి పిలుపునిచ్చిన పూర్తిస్థాయిలో విజయవంతం చేస్తానని తెలిపారు. నాపై నమ్మకం ఉంచి నాకు ఇచ్చిన పదవికి పూర్తిస్థాయిలో న్యాయం చేస్తానని ఆయన ధీమా వ్యక్తం చేశారు. టియుడబ్ల్యూజే 143యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి నారపరాజు హరికిషన్, టీయూడబ్ల్యూజే 143 యూనియన్ నియోజకవర్గ అధ్యక్షులు వంగవీటి శ్రీనివాస్, నియోజకవర్గ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు పడిశాల రఘు సలహాలు సూచనలతో యూనియన్ బలోపేతంలో భాగంగా ముందుకు కొనసాగుతానన్నారు.

## నేలపై హరివిల్లు ...

### మండల వ్యాప్తంగా గ్రామ... గ్రామాన ముగ్గుల పోటీలు

### ఉత్సాహంగా పాల్గొన్న మహిళలు

**తుంగతుర్తి, జనవరి 13, (ప్రజాజ్యోతి):**

ముత్యాల ముగ్గులతో తుంగతుర్తి మండల వ్యాప్తంగా పుడమి పులకించింది. రంగురంగుల రంగవల్లులతో సంక్రాంతి శోభ ముందే వచ్చేసింది! సోమవారం భోగి పండుగ సందర్భంగా మండల పరిధిలోని పలు గ్రామాలలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. పోటీలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. తూర్పుగూడెం గ్రామంలో నిర్వహించిన ముగ్గుల పోటీలలో గెలుపొందిన విజేతలకు దాయం రాజిరెడ్డి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ నాయకురాలు ఝాన్సీ రాజిరెడ్డి బహుమతులు అందజేశారు. ఆమె మాట్లాడుతూ... మహిళలు వారి నైపుణ్యాలను వెలికితీయడంలో సంక్రాంతి ముగ్గులు మంచి గుర్తింపు తెచ్చి పెడతాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# సమాజ మార్పు కోసం మహిళలు పోరాటాల్లోకి రావాలి

### సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు హాశం

**నల్గొండ, జనవరి 13 (ప్రజాజ్యోతి)**

సమాజ మార్పు కోసం మహిళలు పోరాటలోకి రావాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు హాశం అన్నారు. సోమవారం 11వ వార్డు కతాల గూడెం కమ్యూనిటీ హాల్ దగ్గర మామిళ్ళగూడెం మాజీ సర్పంచ్ పనస కాశమ్మ సత్తయ్యల జ్ఞాపకార్థం సిపిఎం ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభకు ముఖ్యఅతిథిగా హాజరైన హాశం మాట్లాడుతూ మహిళలు ఒకప్పుడు వంటింటికే పరిమితమైన వారు నేడు అనేక రంగాలలో ముందు బాగానే ఉంటున్నారని అన్నారు. సమాజంలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని ప్రతి మహిళ ప్రశ్నించిన రోజునే సమాజం పురోగతికి చెందుతుందని అన్నారు. అదేవిధంగా చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించి సమాజంలో మహిళలు ఎందులో తక్కువ కాదని నిరూపించాల్సిన అవసరం ఉందన్నారు. చట్టసభల్లో రిజర్వేషన్ కల్పించినప్పుడే మహిళలకు సరైన గౌరవం దక్కుతుందన్నారు. పాలక ప్రభుత్వాలు ఈ రకమైన నిర్ణయాలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ముగ్గుల పోటీద్వారా మహిళల్లో ఉన్న సృజనాత్మకత వెలికితీయడానికి ఉపయోగపడుతుందని అన్నారు. ఇండ్లు లేని పేదలు అనేకమంది ఉన్నారని రాష్ట్ర ప్రభుత్వం భూమి కొనుగోలు చేసి 120 గజాల చొప్పున ఇచ్చి ఇంటి నిర్మాణానికి ఐదు లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మేనిఫెస్టోలో ప్రకటించిన 6 గ్యారంటీలు కచ్చితంగా అమలు జరపాలని లేనియెడల సిపిఎం పోరాటాలు చేస్తుందని హెచ్చరించారు.



ఈ ముగ్గుల పోటీలలో మొదటి బహుమతి దూదిమెట్ల కళ్యాణి, రెండవ బహుమతి రేవల్లి కావేరి, మూడవ బహుమతి ముడిగా ఆరాధ్య లు పొందారు..సిపిఎం 11వ వార్డు శాఖ కార్యదర్శి పనస చంద్రయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య, జిల్లా కమిటీ సభ్యులు ఎండి. సలీం ,పట్టణకమిటీసభ్యులు తుమ్మలపద్మ, దండెంపల్లి సరోజ, ఉట్కూరు మధుసూదన్ రెడ్డి, గుండాల నరేష్, భూతం అరుణకుమారి, పనస యాదగిరి పనస దేవేందర్, శాఖసభ్యులు దండంపల్లి యాదయ్య, మారయ్య, పామనగుండ్లరాజు, దండంపల్లి లక్ష్మణ్, పాలకూరి శ్రావణ్ కుమార్, వడ్డే ధనమ్మ, పామనగుండ్ల కలమ్మ, అంగన్వాడీ టీచర్ రమాదేవి, ఆర్ పి మమత, అవురేండ్ల కాశయ్య, పాల్గొన్నారు.

## ఘనంగా గోదా రంగనాయకుల కళ్యాణం

**హాలియా, జనవరి 13(ప్రజాజ్యోతి):**



హాలియా పట్టణంలోని సీతారామచంద్రస్వామి ఆలయంలో సోమవారం గోదా రంగనాయకుల కళ్యాణం ఘనంగా నిర్వహించారు. చిట్టిప్రోలు యశ్వంత్ ప్రీతి దంపతులు స్వామివారి కల్యాణానికి పట్టు వస్త్రాలు సమర్పించగా స్థానిక పూజారులు వెంకటాచార్యులు, రమణాచార్యుల ఆధ్వర్యంలో కళ్యాణాన్ని సాంప్రదాయ బద్ధంగా కన్నుల పండుగ నిర్వహించారు. నెల రోజులపాటు తిరుప్పావై పూజలు నిర్వహించిన మహిళా భక్తులు ఆలపించిన పాటలు, సాంప్రదాయ నృత్యాలు, కోలాటాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో కాకునూరి నారాయణ గౌడ్, చిట్టిప్రోలు యాదగిరి, వెంపటి శ్రీనివాస్, రవీందర్, రేపాల రమేష్, హేమంత్, రంజిత్, కోలాటం శంకర్, మహిళలు గార్లపాటి శోభ, చిట్టిప్రోలు పద్మ, శైలజ, రాజ్యలక్ష్మి, పద్మావతి, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## మహిళా ఆర్థికాభివృద్దే ప్రభుత్వ లక్ష్యం: బూత్కూరి వెంకటరెడ్డి



**నడిగూడెం, జనవరి 13, ప్రజాజ్యోతి:**

మహిళల ఆర్థికాభివృద్దే తెలంగాణ ప్రజా ప్రభుత్వం లక్ష్యమని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బూత్కూరి వెంకటరెడ్డి అన్నారు. మండలంలోని గ్రామాల్లో మహిళలకు రాష్ట్ర మంత్రివర్యులు నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి ల ఆదేశానుసారం సోమవారం కోదాడలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంనందు నడిగూడెం మండలానికి సంబంధించిన మహిళలకు ఎంజిఎన్ఆర్ఇజిఎస్ నిధులకు సంబంధించిన ప్రొసీడింగ్స్ కాపీలను అందజేసిన అనంతరం వారు మాట్లాడుతూ తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల మహిళా అధ్యక్షురాలు ముదిరెడ్డి నళిని వెంకటరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు దేవబత్తిని రమేష్ ప్రసాద్, రామిని విజయవర్ధన్ రెడ్డి, గోపాలదాసు గోవిందు, పోలంపల్లి వీరయ్య, ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## నడిగూడెంలో శివునికి ప్రత్యేక పూజలు



**నడిగూడెం, జనవరి 13, ప్రజాజ్యోతి:**

మండల కేంద్రంలోని శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో వేంచేసియున్న శ్రీ సారంగేశ్వర స్వామికి భోగి పండుగను పురస్కరించుకొని ఆలయ పూజారి రాజశేఖర్ శర్మ సోమవారం ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా నువ్వుల నూనెతో దీపారాధన చేసి, పంచామృతాలతో శివుడికి అభిషేకాలు నిర్వహించారు. పుష్య మాసంలో సోమవారం రోజున భోగి, పౌర్ణమి, తిథి, ఆరుద్ర నక్షత్రం కలసిరావటంతో ఈరోజు శివున్ని పూజిస్తే అంతా మంచి జరుగుతుందని ఆలయ పూజారి తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పూజలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

## అడ్డగూడూరు మండల కేంద్రంలో సంక్రాంతి ముగ్గుల పోటీలు



**అడ్డగూడూర్ జనవరి 13 (ప్రజాజ్యోతి)**

అడ్డగూడూర్ మండల కేంద్రంలోని జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాల స్థల ప్రాంగణంలో రేపు 14 తారీకున సంక్రాంతి రోజు జరగబోయే ముగ్గుల పోటీల కార్యక్రమానికి తుంగతుర్తి నియోజకవర్గ శాసన సభ్యులు మందుల సామేల్ విచ్చేయుచున్నారని టి పి సి సి రాష్ట్ర నాయకులు బాలెంల సైదులు తెలిపారు. ముగ్గుల పోటీలకు అడ్డగూడూర్ మండల కేంద్రంలో గల మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ముఖ్య నాయకులు మోత్కూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బాలేంల విద్యాసాగర్ ,అడ్డగూడూర్ టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు పూల పెళ్లి సోమిరెడ్డి, బీసీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి తుప్పతి బీరప్ప, అడ్డగూడూర్ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మేకల పవన్, మహిళా విభాగం నాయకురాలు దాసరి వీరలక్ష్మి, గుత్త వినోద, బొల్ల బువమ్మ సీనియర్ నాయకురాలు, ఆసర్ల వీరమల్లు, నారాబోయిన కుమార్, కందుకూరి నరేష్, బండ నరేందర్, అసర్ల బీరుమల్లు, బాలేంల మధుకర్, బాలేంల జీవన్, ఊడుగు మల్లేష్, పెరమాండ్ల నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలందరూ సంతోషంగా జీవించాలి : ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి

*నడిగూడెం, జనవరి 13, ప్రజా జ్యోతి:*



కోదాడ నియోజకవర్గ ప్రజలందరు సుఖ, సంతోషంగా జీవించాలని కోదాడ శాసన సభ్యురాలు నలమాద ఉత్తమ్ పద్మావతి రెడ్డిఅన్నారు.కోదాడనియోజకవర్గప్రజలందరికీ భోగి, సంక్రాంతి, కనుమ పండుగ శుభాకాంక్షలను సోమవారం తెలిపారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఆనందంగా జీవించాలని, చేపట్టిన పనులన్నీ విజయవంతమై, అనుకున్న పనులన్ని నెరవేరి ప్రజలందరికీ మంచి జరగాలని కోరారు. నియోజకవర్గం అభివృద్ధికి చేపట్టే పనులకు ప్రజలందరూ సహకరించాలని తెలిపారు.

## ఘనంగా పూర్వ విధ్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



*నిడమనూరు,జనవరి13(ప్రజాజ్యోతి ):*

నిడమనూరు మండలంలోని ముకుందాపురం గ్రామంలోని శాంతినికేతన్ గురుకుల ఉన్నత పాఠశాలలో 2005-2006 విధ్యా సంవత్సరంలో 10వ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు సోమవారం పాఠశాలలో ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనాటి మదుర స్మృతులను తులచుకొని సంతోషంగా గడిపారు. ఎన్నో ఏళ్ల తరువాత కలుసుకున్న పూర్వ విధ్యార్థులు ఓక్కరికోక్కరూ ఆప్యాయంగా పలకరించుకుంటు సంతోషంగా ఉందన్నారు. అనంతరం ఆనాటి ఈనాటి ఉపాధ్యాయులను శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు బాసిరెడ్డి అక్కిరెడ్డి, నందికొండ లక్ష్మారెడ్డి, మోహన్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, పూర్వ విద్యార్థులు రమేష్, వీర పరక్రమ రెడ్డి, సుధాకర్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, స్వాతి, ప్రీతి, అన్నపూర్ణ ,తదితరులు, పాల్గొన్నారు.

## గోదాంను కూల్చి నూతన భవనాల నిర్మాణాలు చేపట్టడం సరికాదు

### -పిఏసిఏస్ సంఘం సభ్యులు



*నిడమనూరు, జనవరి13 (ప్రజాజ్యోతి ):*

మండల కేంద్రంలోని విద్యానగర్ కాలనీలో ఉన్న ప్రాధమిక సహకారం సంఘం (పీఏసీఎస్) పాత భవనాన్ని కూల్చవద్దని పీఏసీఎస్ సంఘం సభ్యులు, రైతులు కోరారు. త్రిపురారం పీఏసీఎస్ సంఘం పాత భవనం, 'గోదాంను కూల్చినూతన భవన నిర్మాణాలు చేపట్టాలని ఇటివల చైర్మన్ ఆధ్వర్యంలో పాలకవర్గం తీర్మానం చేశారు. దీంతో నూతన భవనాన్ని నిర్మించాలని పాలక వర్గం చేసిన తీర్మానాన్ని వ్యతిరేకిస్తు సంఘం సభ్యులు, రైతులు సంయుక్తంగా సోమవారం ఇంచార్జీ సీఈఓ సైదులుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..రైతుల అభివృద్ధి ఉపయోగపడే సంఘం డబ్బులను అనవసరంగా ఖర్చులు చేయడం తగదన్నారు. వినియోగంలో ఉన్న భవనాలను కూల్చి నూతన భవనాలను కట్టడం వల్లన కమీషన్ వస్తుందని పాలకవర్గం చూస్తుందని విమర్శించారు. పాలక వర్గం చేసిన తీర్మాణాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో రామానుజ రెడ్డి, అనుముల నర్సిరెడ్డి, అనంత రెడ్డి, భరత్ రెడ్డి, పీబీ శ్రీనివాస్, అనుముల శ్రీనివాస్ రెడ్డి, అనుముల శ్యాం సుందర్ రెడ్డి, శంకర్ రెడ్డి, మహేష్, రైతులు ,తదితరులు, పాల్గోన్నారు

# మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి!

### పెద్ద ఎత్తున ముగ్గుల పోటీలో పాల్గొన్న మహిళలు

*తుంగతుర్తి, జనవరి 13, (ప్రజా జ్యోతి ):*



మహిళలు ఇంటికే పరిమితం కాకుండా అన్ని రంగాల్లో రాణించాలని, అప్పుడే మంచి గుర్తింపు వస్తుందని, సంక్రాంతి పండుగ సంబరాలు, ముగ్గులు మన సాంప్రదాయమని దాయం రాజిరెడ్డి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ నాయకురాలు దాయం రాజిరెడ్డి రెడ్డి అన్నారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకొని సోమవారం భోగి పండుగ సందర్భంగా మండల పరిధిలోని వెంపటి ప్రాథమిక పాఠశాలలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు.ముగ్గుల పోటీలో మహిళలు, యువతులు పెద్ద ఎత్తున పాల్గొని రంగురంగుల ఆకర్షణీయమైన, సాంప్రదాయమైన ముగ్గులను వేశారు. సంక్రాంతి పండుగ ప్రాశస్త్యాన్ని, సందేశాన్ని వివరిస్తూ అందరికీ శుభాకాంక్షలను తెలుపుతూ ముగ్గులను చిత్రీకరించారు. వివిధ ఆకారాల్లో రూపుదిద్దుకున్న ముగ్గులు న్యాయనిర్ణేతలను, చూపరులను ఎంతో ఆకర్షించాయి. ముగ్గుల పోటీదారులను రెండు గ్రూపులుగా విభజించి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను గ్రామస్తులందరూ కలిసి విజేతలకు అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్న మహిళలను అభినందించారు. నేటి సమాజంలో జరుగుతున్న విషయాలను నిశితంగా గమనించాలని, మహిళలు చైతన్యంగా ఉండాలని తెలిపారు. సంక్రాంతి పండుగను ప్రశాంత వాతావరణంలో ప్రతిఒక్కరు కుటుంబ సభ్యులతో ఉత్సాహంగా జరుపుకోవాలని కోరుకుంటూ గ్రామస్తులందరికీ సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు సగ్గం నరసయ్య, మాజీ సర్పంచులు అబ్బగాని పద్మ సత్యనారాయణ గౌడ్, కొండగడుపుల నాగయ్య, తునికి సాయిలు, మాజీ ఉపసర్పంచ్ భాష బోయిన వెంకన్న, కొండ వెంకన్న, సూదగాని రాజయ్య, ఫిజికల్ డైరెక్టర్ కొండగడుపుల యాకయ్య, కటికి రెడ్డి వెంకన్న, అబ్బగాని ఎల్లయ్య, ఎనగందుల మల్లేష్ నేత, తునికి మురళి, నాగయ్యతో పాటు యువకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఆపదలో కార్యకర్తకు అండగా కాంగ్రెస్

### బాధితునికి రూ. 50వేల ఆర్థిక సాయం

*భూదాన్‌పోచంపల్లి, జనవరి 13 (ప్రజాజ్యోతి )*



మున్సిపాలిటీలోని ముక్తాపూర్ గ్రామంలో కాంగ్రెస్ కార్యకర్త ఇట్టామోని బాలరాజు గత కొన్ని రోజుల క్రితం ప్రమాదవశాత్తు తాటి చెట్టుపై నుండి కింద పడి రెండు కాళ్లు మరియు నడుము విరిగి లెవలేని స్థితిలో ఉండటంతో కాంగ్రెస్ నాయకులు ఔదార్యం చాటి 50,000వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బండారు ప్రకాష్ రెడ్డి చెన్నకేషవ చైర్మన్ సన్న నరసింహ యాదవ్ ఇట్టమోని నరేందర్ బండారు శేఖర్ రెడ్డి సప్పిడి చంద్రశేఖర్ రెడ్డి అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ కొండమడుగు ఎల్లస్వామి నార్లకంటి రామ్ రెడ్డి ఇట్టమోని మహేష్ సన్న బాల మల్లేష్ శ్రీరామ్ పాండు పుట్టపాక వెంకటేష్ గౌడ్ ఇట్టమోని నరసింహ గుండ్ల నవీన్ గౌడ్ మునుకుంట్ల లక్ష్మణ్ గౌడ్ కొండమడుగు చంద్రయ్య సిద్దగోని మహేష్‌గౌడ్ గోదాసు శ్రీశైలం బండారు వినోద్ రెడ్డి కొండమడుగు శ్రీకాంత్ ఒంట్టేద్దు ఎల్లయ్య కుతాడి ప్రభాకర్ గొలనుకొండ శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా ఫణిగిరి దేవాలయంలో శ్రీ గోదారంగనాథ స్వాముల కళ్యాణం

*నాగారం జనవరి13ప్రజా జ్యోతి*



లోక కళ్యాణార్థం నాగారం మండలం ఫణిగిరి గ్రామంలో శ్రీ రెండో భద్రాద్రిగా కొలువైన శ్రీ శ్రీ శ్రీ శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ సారధ్యంలో చైర్మన్ గట్టు లక్ష్మీకాంత్ ఆధ్వర్యంలో దేవాలయ అర్చకులు కురేశం సంతోష్ కుమార్ ఆచార్యులు, సాకేతపురం నాగేంద్ర ఆచార్యులు దేవాలయ లో ధనుర్మాస (మార్గశిర) బహుళ పౌర్ణమి శుభ సందర్భంగా సోమవారం శ్రీ గోదారంగనాథ స్వామి వార్ల కళ్యాణం వైభవోపేతంగా నిర్వహించడం జరిగింది.ఇట్టి కార్యక్రమం లో అనేక మంది భక్తులు పెద్ద సంఖ, స్వామి వారి కల్యాణంతరం తీర్థ ప్రసాదాలు, భోజనాలు తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎర్ర యాదగిరి, నాతి వీరమల్లు, శంకరయ్య నాగమణి సోమయ్య యాదగిరి భిక్షం కోట కృష్ణారెడ్డి లలిత కాశిరెడ్డి రాంరెడ్డి శేఖర్ రెడ్డి విద్యాసాగర్ రెడ్డి, కరుణ మందడి శ్రీధర్ నిహారిక పర్వతం శ్రీనివాస్ నిర్మల దాసరి వెంకన్న నాగమణి దంపతులు తదితరులు పాల్గొన్నారు.

## తుంగతుర్తి మండలంలో వైభవంగా భోగి పర్వదిన వేడుకలు







*తుంగతుర్తి, జనవరి 13, (ప్రజా జ్యోతి ):*

మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో సోమవారం సంక్రాంతి పర్వదిన సందర్భంగా మొదటి రోజు భోగి పండుగ వేడుకలు వైభవంగా ప్రజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ మేరకు ప్రజలు పెద్ద ఎత్తున వేకువ జామునే లేచి తలంటి స్నానాలు చేసిన అనంతరం భోగిమంటలు వేసి పిల్లలు పెద్దలు పాడుతూ డాన్సులు చేస్తూ సందడి చేశారు. ప్రతి ఒక్కరూ తమ ఇంటి ముందు భోగి మంటలు వేసి సంతోషంగా గడిపారు.ఇళ్ళ ముందు వివిధ రంగులతో ముగ్గులు వేశారు. అట్టి ముగ్గులు నవధాన్యాలతో పాటు గొబ్బెమ్మను ఉంచి ప్రత్యేక పూజలు చేశారు. దీంతో ప్రతి గ్రామంలో పండుగ సందడి వాతావరణం నెలకొంది. హరిదాసులతో పాటు అలంకరించిన బసవన్నలు ప్రతి ఇంటి ముందు వెళ్లాయి. ఈ సందర్భంగా చిన్నారులకు రేగు పళ్ళుతో తలపైతలంబ్రాలుగా పోసి ఆశీర్వదించారు. ఈ మేరకు మండల కేంద్రంలోని పట్టాభి సీతారామ చంద్ర స్వామి దేవాలయంలో శ్రీ గోదా రంగనాథ కళ్యాణవేడుకలు భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

# క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదం

**– ఎస్ఐ భాస్కర్ రెడ్డి భూదాన్**

*పోచంపల్లి, జనవరి 12 (ప్రజా జ్యోతి)*



మండలంలోని భీమనపల్లి గ్రామంలో సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకుని కబడ్డీ ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా కబడ్డీ పోటీలను స్థానిక ఎస్ఐ భాస్కర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని క్రీడాలను ప్రారభించారు. ఈసందర్భంగాఆయనమాట్లాడుతూ మనిషి జీవితంలో క్రీడలు చాలా ప్రాముఖ్యతమని క్రీడలు మనకు ఆనందాన్ని ఉల్లాసాన్ని ఉత్సాహాన్ని ఆరోగ్యాన్ని ఇస్తాయని ఆనందాన్ని వ్యక్తం చేశారు. క్రీడాకారులకు గ్రామ ప్రజానీకానికి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో భీమానపల్లి సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు కొత్త పర్వథ్ రెడ్డి అధ్యక్షులు అనీరెడ్డి జగన్ రెడ్డి ప్రధానకార్యదర్శికర్నాటిపాండుజైపాల్ రెడ్డి వెంకటేష్ మల్లేష్ శేఖర్ లక్ష్మారెడ్డి యాట కైలాసం రాజు శ్రీను కృష్ణ రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కాంగ్రెస్ టీ ఎస్సీ డిపార్ట్మెంట్ జిల్లా చైర్మన్ బోడ స్వామి జన్మదిన వేడుకలు

*నల్గొండ జనవరి 13 (ప్రజా జ్యోతి )*



కోమటిరెడ్డి వెంకటరెడ్డి అనుచరుడు మరియు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం వీరాభిమాని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్మెంట్ జిల్లా చైర్మన్ బోడ స్వామి జన్మదిన వేడుకలు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు గుమ్మల మోహన్ రెడ్డి ,మధుసూదన్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి వంగూరు లక్ష్మి కత్తుల కోటి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.అనంతరం కేక్ కట్ చేసి, శాలువాలు, పూల బొకేలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..నా పుట్టినరోజు వేడుకలు ఇంత ఘనంగా జరిపినందుకు గుమ్మల మోహన్ రెడ్డి మధుసూదన్ రెడ్డి వంగూరు లక్ష్మయ్య కత్తుల కోటి పెరికి అంజయ్య బోగారి రామకృష్ణ పెరిక హరి ప్రసాద్ లకు మరియు ఎస్సీ డిపార్ట్మెంట్ అధ్యక్ష కార్యదర్శులకు అందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు ప్రభుత్వం నుండి వచ్చే సంక్షేమ పథకాలను ప్రజలందరికీ చేరవేసే విధంగా కృషి చేస్తానని అలాగే ఎవరికి ఏ కష్టం వచ్చినా నేను ఆదుకుంటానని, ప్రజల కొరకు ప్రజా శ్రేయస్సు కోసమే పాటుపడతానని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో..కుడుతాల నాగరాజు జిల్లా కన్వీనర్, అల్లుడు శీను ,బాకీ శివ,రెడాపాక విజయ్,కురుపటి గణేష్,పట్టణ అధ్యక్షులు చిరుమార్థి శ్రీను, వంపు చంద్రమౌళి, ఉపేందర్,రాజా,రమేష్,సంపత్ ,తదితరులు పాల్గొన్నారు.

## వైభవోపేతంగా శ్రీగోదా దేవి రంగనాయకుల స్వామి కళ్యాణం




*భూదాన్ పోచంపల్లి, జనవరి 13 (ప్రజాజ్యోతి )*

మండలంలోని కనుముక్కల గ్రామంలో శ్రీ పద్మావతి సమేత వెంకటేశ్వర స్వామిదేవాలయంలో ఆలయకర్తలు మాజీ జడ్పిటిసి కోట పుష్పలత మల్లారెడ్డి ఆధ్వర్యంలో శ్రీ గోదా దేవి రంగనాయకుల స్వామి కళ్యాణం ఘనంగా వైభవోపేతంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆలయ అర్చకులు చిలుకమారి వంశీకృష్ణ చార్యులు కల్యాణాన్ని బ్రహ్మ మంత్రోచ్చరణ మధ్య కళ్యాణం శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం భక్తులందరికీ మహానదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి కోట పుష్పలత మల్లారెడ్డి మాజీ సర్పంచుల కోట అంజిరెడ్డి చుక్క శోభ శంకర్ మాజీ ఉప సర్పంచ్ పాక నరసింహ పాక చంద్రయ్య ఆర్ అండ్ బి డి కృష్ణారెడ్డి శోభ శాశ్వత గోదా కళ్యాణకర్తలు బోళ్ల సత్తయ్య కళావతి రంగ మధు నూకల లింగస్వామి రాజేష్ భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సంస్కృతి సాంప్రదాయానికి ప్రతీక సంక్రాంతి

**కాంగ్రెస్ పాలనలో ప్రజలంతా సంతోషంగా ఉన్నారు**

**జిల్లా గ్రంధాలయ చైర్మన్ వంగవీటి రామారావు**






*కోదాడ టౌన్, జనవరి 13 (ప్రజా జ్యోతి ):*

సంస్కృతి, సాంప్రదాయానికి ప్రతీక సంక్రాంతి పండుగ అని జిల్లా గ్రంధాలయ చైర్మన్ వంగవీటి రామారావు అన్నా రు. సోమవారం కోదాడ పట్టణంలోని 34 వ వార్డులో స్థానిక కౌన్సిలర్ గంధం యాదగిరి ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగ వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనలో ప్రజలంతా సంతోషంగా ఉన్నారని పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమన్నారు. పండుగ సందర్భంగా ముగ్గుల పోటీలు పెట్టి మహిళలు అందరికీ బహుమతులు అందించడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో 34 వార్డ్ కౌన్సిలర్ గంధం యాదగిరి, రాష్ట్ర నాయకులు మహబూబ్ జానీ, ఎర్నేని బాబు, మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, ఏపూరి రాజు, చింతాబాబు మాదిగ, కాంపాటి శ్రీను, గుండె పంగు రమేష్,సోమపొంగు పార్వతి తదితరులు పాల్గొన్నారు.

## ఉర్స్ ఉత్సవాలకు పార్కింగ్ స్థలాలను పరిశీలించిన సిఐ చరమందరాజు



*పాలక వీడు, జనవరి 13(ప్రజా జ్యోతి ):*

సూర్యాపేట జిల్లా పాలకీడు మండలం జాన్ పహాడ్ దర్గా గ్రామంలో కులమతాలకతీతంగా భక్తిశ్రద్ధలతో జరుపుకునే జాన్ పాక్ షహీద్ బాబా దర్గా ఉర్సు ఉత్సవాలు జనవరి 24వ తారీఖున ప్రారంభమవుతున్నాయి, ఈ సందర్భంగా హుజూర్నగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ జి. చరమందరాజు జాన్ పహాడ్ దర్గా వద్ద నేరేడుచర్ల నుండి జాన్ పహాడ్ దర్గా రోడ్డు, దామచర్ల నుండి జావ్ పహాడ్ దర్గా వరకు వాహనాలు వచ్చే మార్గంలో పార్కింగ్ ఏరియాను పరిశీలించి, పార్కింగ్ స్థలాలు ఇచ్చే రైతులతో వారు మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ట్రాఫిక్ కు ఎటువంటి అంతరాయం లేకుండా దర్గాకు వచ్చే భక్తులకు సౌకర్యం కల్పించడానికి అందరూ సహకరించాలని కోరారు, ఈ కార్యక్రమంలో పాలకవీడు ఎస్ఐ కే లక్ష్మీ నరసయ్య, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎన్ వి సుబ్బారావు, మాజీ ఎంపీపీ భూక్య గోపాల్ నాయక్, జిల్లా నాయకులు మోతిలాల్ నాయక్ వక్ఫ్ బోర్డ్ ఇన్స్పెక్టర్ మహుమూద్, దర్గా ముజావరి సయ్యద్ జానీ తదితరులు పాల్గొన్నారు.

## రంగవల్లులు సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకలు

**– ఎమ్మెల్యే సతీమణి బత్తుల మాధవి**



*మిర్యాలగూడ, జనవరి 13, (ప్రజాజ్యోతి ):*

ఐకమత్యానికి, సంస్కృతి,సాంప్రదాయాలకు రంగవల్లులు ప్రతీకలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి సతీమణి మాధవి అన్నారు. సంక్రాంతి పర్వదినం సందర్భంగా మిర్యాలగూడ మండలంలోని యాద్గార్ పల్లి లో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గాయం ఉపేందర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీలకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఆమె మాట్లాడుతూ ఇలాంటి పోటీల వలన మహిళలు సృజనాత్మకత పెరుగుతుందని, కులమతాలకతీతంగా పల్లెల్లో ఐకమత్యం పెంపొందుతుందని అన్నారు. ముగ్గుల పోటీలలో గెలుపొందిన మహిళలకు బహుమతులు అందజేశారు. మూడు రోజుల తెలుగువారి సంప్రదాయ పండుగ సంక్రాంతి అందరి జీవితాలలో వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ గాయం రజిత ఉపేందర్ రెడ్డి, అప్పనబోయిన వెంకటమ్మ వెంకయ్య, జొన్నలగడ్డ శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ నాయకులు నక్క ఆశాలు, కారంపూడి రవి, కాంగ్రెస్ కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## సెల్ టవర్ల సామాగ్రి మాయం చేస్తున్న దొంగ అరెస్ట్

*మిర్యాలగూడ, జనవరి 13, (ప్రజాజ్యోతి ):*

సెల్ టవర్లను లక్ష్యంగా చేసుకొని అందులోని విలువైన బ్యాటరీలు, రేడియో రిమోట్ యూనిట్లను అపహరిస్తున్న పాత నేరస్థున్ని అదుపులోకి తీసుకున్నట్లు మిర్యాలగూడ రూరల్ ఎసై పి.లోకేష్ తెలిపారు. సోమవారం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో చోరీ వివరాలు వెల్లడించారు. మిర్యాలగూడ మండలం ధీరావత్ తండాకు చెందిన ధీరావత్ నవీన్ జల్సాలకు అలవాటు పడి దొంగతనాలను వృత్తిగా ఎంచుకున్న పాత నేరస్తుడు. ఇతనిపై వివిధ పోలీస్ స్టేషన్లో 16 కేసులు నమోదై ఉన్నాయి. మరో నిందితుడు పెన్ పహాడ్ మండలం ధర్మాపురం తండా కు చెందిన లకావత్ వెంకన్న ను కలుపుకొని గ్రామ శివారులో ఉన్న సెల్ టవర్లను లక్ష్యంగా చేసుకొని అందులో ఉన్న విలువైన బ్యాటరీలను రేడియో రిమోట్ యూనిట్లను అపహరిస్తూ హైదరాబాదులో అమ్ముకొని సొమ్ము చేసుకుంటున్నాడు. మిర్యాలగూడ రూరల్ పరిధిలోని ఐలాపురం, నందిపాడు శివారులోని ఎయిర్ టెల్ సెల్ టవర్ల నుండి సామాగ్రిని దొంగిలించి హైదరాబాదులో అమ్ముకొని సొమ్ము చేసుకున్నాడు. ఎయిర్టెల్ కు చెందిన మొబైల్ పెట్రోలింగ్ సెక్యూరిటీ గార్డ్ ఎండి యాకూబ్ పాషా ఫిర్యాదు చేయడంతో దర్యాప్తు చేపట్టిన పోలీసులకు సోమవారం తెల్లవారుజామున వెంకట వెంకటాద్రిపాలెం వద్ద పెట్రోలింగ్ చేస్తున్న పోలీసులకు నిందితులు బైక్ పై తారసపడటంతో ఆపేందుకు ప్రయత్నించగా లకావత్ వెంకన్న పారిపోగా, ధీరావత్ నవీన్ ను అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. అతని వద్ద 2.50 లక్షల విలువైన ఆర్ ఆర్ యు లను, బైకును స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఎన్ని కేసులు నమోదు అయినప్పటికీ నిందితుల వక్రబుద్ధి మారకపోవడంతో నిందితులపై సస్పెక్ట్ సీట్ ఓపెన్ చేసినట్లు ఎస్సై లోకేష్ తెలిపారు. పరారీలో ఉన్న వెంకన్నను త్వరలోనే పట్టుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎసై –2 వెంకటేశ్వర్లు, కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.



# మీ వాడిగా.. మీ ప్రతి కష్టంలో తోడుంటా.....!

– యువ నాయకుడు యర్రమళ్ళ దినేష్

– భోగి సందర్భంగా మహిళలకు ముగ్గుల పోటీ



**మిర్యాలగూడ, జనవరి 13, (ప్రజా జ్యోతి ):**

వార్డులో ఏ కుటుంబంలో ఏ సమస్య వచ్చినా మీ వాడిగా, కుటుంబ సభ్యుడిగా ముందుండి పరిష్కారానికి కృషి చేస్తానని పట్టణంలోని 19వ వార్డ్ యువ నాయకుడు ఎర్రమళ్ళ దినేష్ అన్నారు. భోగి సందర్భంగా సోమవారం వార్డులో తన సొంత ఖర్చులతో మహిళలకు ముగ్గుల పోటీ నిర్వహించారు. ఈ పోటీలలో మహిళలు పెద్ద ఎత్తున ఉత్సాహంగా పాల్గొన్నారు. ముగ్గుల పోటీకి న్యాయ నిర్ణేతగా పట్టణంలోని ప్రముఖ డాక్టర్ సుష్మా వరప్రసాద్ వ్యవహరించారు. ముగ్గుల పోటీలలో అత్యంత ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా దినేష్ మాట్లాడుతూ వార్డు సమస్యలు ఎక్కడికక్కడ పేరుకుపోయాయని పరిష్కరించేవారు లేరని అన్నారు. సామాజిక సేవా ధ్యేయం తో వార్డులోని ప్రతి పేదింటి ఆడబిడ్డ కళ్యాణానికి తన వంతుగా పదివేల రూపాయలు ఆర్థిక సహాయం చేస్తున్నానని, ఇంటిలో ఎవరైనా చనిపోయిన బాధలో ఉన్నప్పటికీ ఆ కుటుంబానికి అండగా ఆర్థిక సహాయం అందిస్తున్నానని అన్నారు. వార్డులో ఎవరికి ఏ కష్టం వచ్చినా ముందుండి సమస్య పరిష్కారానికి తన ముందు సహాయ సహకారాలు అందజేస్తానని అన్నారు. కుల మతాలకతీతంగా సంక్రాంతి వేడుకల్లో భాగంగా ముగ్గుల పోటీలలో పాల్గొని వార్డు మహిళలు ఐకమత్యం చాటటం అభినందనీయమన్నారు. సామాజిక సేవలోనే భాగంగా ఏమి ఆశించకుండా తన సేవా కార్యక్రమాలు కొనసాగిస్తానని చెప్పారు.

## నాంపల్లి మండల ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు



**నాంపల్లి, జనవరి, 13 (ప్రజా జ్యోతి ):**

మండల ప్రజలందరూ సంక్రాంతి పండుగ పర్వదినం పురస్కరించుకొని సుఖ సంతోషాలు, ఆయురారోగ్యాలతో భోగి, సంక్రాంతి, కనుమ పండుగ జరుపుకోవాలని ఫార్మర్ పబ్లిక్ ప్రాసిక్యూటర్, న్యాయవాది ఎన్ ఆర్ ఎఫ్ సొసైటీ చైర్మన్ నక్క రవీందర్ తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సంవత్సర మొత్తం అన్ని విధాలుగా అందరూ తమ తమ రంగాలలో రాణించాలని కోరుకుంటూ సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.

## ఘనంగా గోదా రంగనాథ స్వామి కళ్యాణ మహోత్సవం



**మోతె, జనవరి 13 (ప్రజా జ్యోతి ):**

సోమవారం మండల పరిధి లోని నరసింహపురం గ్రామంలో శ్రీ సీతారామాంజనేయ అనంత రామలింగేశ్వర స్వామి దేవస్థానం లో గత 15 సంవత్సరాలుగా ధనుర్మాస వ్రతాన్ని ఆచరించి గోదా రంగనాథ కళ్యాణ మహోత్సవాన్ని చేయడం ఆనవాయితీగా వస్తుంది. గ్రామంలో భోగి పండుగను పురస్కరించుకొని పెద్ద ఎత్తున భక్తులు గ్రామ ప్రజలు ఈ కళ్యాణ మహోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో వీక్షించి భోగి పండుగ వేళ కళ్యాణ మహోత్సవంలో పాల్గొని దేవుని దీవెనలు అందుకొని నూతన సంవత్సరంలో అష్టఐశ్వర్యాలతో తమ గ్రామ ప్రజలు పిల్లాపాపలు గ్రామ పెద్దలు సుఖ సంతోషాలతో ఉండాలని కళ్యాణ మహోత్సవంలో భక్తులు దేవుని వేడుకొన్నారు. ఈ కార్యక్రమంలో వేద పండితులు కాందూరి విజయ్ కుమార్ ఆచార్యులు మంత్రోచ్ఛారణల మధ్య ఆలయ కమిటీ చైర్మన్ కొండ లక్ష్మయ్య ఆధ్వర్యంలో భక్తి జన సందోహంతో కళ్యాణోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది.

# ఎన్ ఎస్ యుఐకి ధీటుగా భారత విద్యార్థి సంఘం

**యువజన విభాగం రంగం లోకి దిగబోతుంది**

**యువజన కాంగ్రెస్‌ను అడ్డుకునేందుకు**

**బి ఆర్ ఎస్ యువజన విభాగం రాబోతుంది. ఎమ్మెల్యే అనిల్ రెడ్డి నీకు తట్టుకునే శక్తి ఉందా**

**నువ్వా నేనా సై**

**తస్మాత్ జాగ్రత్త**

**కాంటెస్టెడ్ ఎంపీ క్యామ మల్లేష్ మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి**




**భువనగిరి, జనవరి 13, (ప్రజాజ్యోతి)**

యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రం లోని బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఆలేరు మాజీ, ఎమ్మెల్యే గొంగిడి సునీత జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణ రెడ్డి, కాంటెస్టెడ్ ఎంపీ క్యామ మల్లేష్ ఆధ్వర్యంలో ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా

**ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మాట్లాడుతు**

మేము, 10యేండ్లు అధికారంలో ఉన్నాం, కెసిఆర్ నాయకత్వం లో ఉద్యమాన్ని నడిపిన వాళ్లము ఏనాడూ కూడ గొడవలు చేయలేదు. పార్టీ కార్యాలయలపై దాడులు చేయలేదు. ఇక భువనగిరి విషయానికి వస్తే ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి కి ప్రజలు ఓట్లు వేసి అభివృద్ధి చేయండి అంటే ఎన్ ఎస్ యు ఐ యూత్ కాంగ్రెస్ వారి చేత దాడులు, చేపిస్తు తమ పబ్బం గడుపుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేసారు. 6గ్యారంటీలపై భువనగిరి నియోజకవర్గం అభివృద్ధి పై మాట్లాడితే దాడులు చేపించి నాన హంగామా సృశిస్తున్నారని ప్రశాంతంగా ఉన్న భువనగిరి ని ఎన్నడూ లేని విధంగా ఎమర్జెన్సీ ని తలపించేలే భువనగిరి పట్టణ ప్రజలను భయభ్రాంతులకు గురిచేసారని అన్నారు. ప్రజా స్వామ్యం లో ఇదొక చీకటి రోజుగా మిగిలిపోతుందని అన్నారు. రాచకొండ పరిధిలో 6.000మంది పోలీసుల బలగాలను ఉపయోగించి మా నాయకులను కార్యకర్తలను ఎక్కడికక్కడ హౌస్ అరెస్ట్ లు చేసి పండగ పూట బయట పనులకు వెళ్లిన వారిని కూడ అరెస్ట్ చేసి వివిధ పోలీస్ స్టేషన్ ల చుట్టూ తిప్పారని అన్నారు. కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఇంత అహంకారం పనికి రాదని రాబోయే రోజుల్లో తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని అన్నారు. అదే విధంగా మా బి ఆర్ ఎస్ పార్టీ కి 70 లక్షల మంది కార్యకర్తలు ఉన్నారని మేము ఒక్క మాట చెబితే రణరంగమే జరుగుతుందని మీకు తట్టుకునే శక్తి ఉందా అని ప్రశ్నించారు.??అలాగే ప్రజా స్వామ్యం లో నిరసన తెలిపే హక్కు ప్రతి ఒక్కరికి ఉందని గుర్తు చేసారు. ఎమ్మెల్యే అనిల్ రెడ్డి నీవు మతిభ్రమించి మాట్లాడుతున్నావు దమ్ము ధైర్యం ఉంటే అభివృద్ధి పై మాట్లాడు కాని దాడులకు ప్రేరేపించడం మంచిది కాదని హితవు పలికారు తస్మాత్ జాగ్రత్త అని తీవ్రంగా మండలించారు

**భువనగిరి జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణ రెడ్డి మాట్లాడుతూ**

ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి నా వయస్సు 70సంవత్సరాలు ఉన్నాయ్ కాని నేను 71సంవత్సరాలు ఉన్నాను. వయసులో పెద్ద మనిషి ఇలా మాట్లాడొచ్చా అని అడిగావు కాని, నీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ ఉద్యమాన్ని నడిపించి 10సంవత్సరాలు అధికారం లో ఉండి ముఖ్యమంత్రి గా, పని చేసిన తెలంగాణ జాతి పిత మా కెసిఆర్ ని అన్నప్పుడు నోరు ఎందుకు మూసుకున్నావు ఆనాడు గుర్తుకు రాలేదా?? పెద్ద చిన్న అనే విషయం ఈనాడు మాట్లాడుతున్నావు నీ క్యాంప్ కార్యాలయం లో పోలీసు బలగాలను పెట్టుకొని భయ భ్రాంతులకు గురిచేసావు నేను, 30సంవత్సరాలు సింగిల్ విండో చైర్మన్ గా పని చేశాను. 14సంవత్సరాలు ఉద్యమంలో ఉన్నాను. తఉన్న ఆస్తులు అమ్ముకొని పని చేసినం నీలాగా వేరే రాష్ట్రాలు పోయి రియల్ స్టేట్ వ్యాపారాలు చేయలేదు. బిడ్డ గుర్తు పెట్టుకో మా దేవుడు కెసిఆర్ ని అంటే మాత్రం ఊరుకునేది లేదని దాడులకు ప్రతి దాడులు తప్పవని హెచ్చరించారు. అలాగే మీకు ఎన్ ఎస్ యు ఐ, యువజన కాంగ్రెస్ ఉంటే మాకు కూడా బి ఆర్ ఎస్ వి విద్యార్థి విభాగం యువజన విభాగం ఉన్నాయని రేపటి నుండి మేము కూడ వాళ్ళను రంగం లోకి దింపుతున్నామని దమ్ము ధైర్యం ఉంటే ఇక కాస్కో అనిల్ రెడ్డి అని తీవ్రంగా హెచ్చరించారు.

**కాంటెస్టెడ్ ఎంపీ క్యామ మల్లేష్ మాట్లాడుతూ**

మేము మా జిల్లా కార్యాలయం లో కాంగ్రెస్ ప్రభుత్వం రైతు రుణమాఫీ చేయలేదని 6గ్యారంటీ లు అమల వడం లేదని ప్రెస్ మీట్ పెట్టుకుంటే ఎమ్మెల్యే అనిల్ రెడ్డి తమ పార్టీ ఎన్ ఎస్ యుఐ యువజన కాంగ్రెస్ గుండాలను మా కార్యాలయానికి పంపించి మా కార్యాలయం పై దాడి చేయించారని ఘాటుగా విమర్శించారు. మాకార్యాలయం పై దాడి చేసిన వారిని మందలించే కార్యక్రమం చేసి ఉంటే ఇక్కడి దాకా రాకపోయేది కాని నీవు ఎమ్మెల్యే అని మర్చిపోయి ని కార్యకర్తలను ఉసిగొల్పడం ఏందీ అని ప్రశ్నించారు. ఇప్పటికైనా భువనగిరి నియోజకవర్గం పై శ్రద్ద వహించి, ప్రజలకు మంచి చెయ్యి చేతకాకపోతే రాజీనామా చెయ్యి అంతే కాని దాడులు నిర్వహిస్తే చూస్తు ఊరుకోబోమని ప్రతి దాడులకు దిగుతామని నేటి నుండి, మా బి ఆర్ ఎస్వి విద్యార్థి విభాగం యువజన విభాగం రంగం లోకి దిగబోతుందని తస్మాత్ జాగ్రత్త అని హెచ్చరించారు. అలాగే మా కార్యాలయం పై దాడి చేసిన వారిపై పోలీస్ శాఖ వారు పీడీ యాక్టులు నమోదు చేసి జైలుకు పంపాలని లేని యెడల మరో ఉద్యమం తప్పదని అన్నారు.

# పార్టీ కార్యాలయాలపై దాడులు చేస్తే ప్రతి దాడులు తప్పవు

**ఎన్ ఎస్ యు ఐ యువజన కాంగ్రెస్ పై హత్యయత్నం కేసులు నమోదు చేయాలి**

**ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్**





**భువనగిరి, జనవరి 13 (ప్రజాజ్యోతి )**

బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా కార్యాలయం పై దాడి చేసిన ఎన్ ఎస్ యు ఐ యువజన కాంగ్రెస్ నాయకుల పై వారిపై, పీడీ యాక్ట్ నమోదు చేసి హత్య యత్నం కేసులను నమోదు చేయాలనీ ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ డిమాండ్ చేసారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మీడియతో మాట్లాడుతూ గత రెండు రోజుల క్రితం మా జిల్లా కా ర్యాలయం లో ప్రభుత్వం ప్రజలకోసం సరిగ్గా పని చేస్తలేదని, రైతులకు రుణ మాఫీ చేయడం లేదని మహిళకు తులం బంగారం ఎక్కడ అని, నెలకు ఆడ వాళ్లకు, 2500ఎక్కడ అని 6గ్యారంటీ ల అమలు పై ప్రజల తరపున ప్రశ్నించడానికి ప్రెస్ మీట్ నిర్వహిస్తే, భువనగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే మా కార్యాలయం పై ఎన్ ఎస్ యు ఐ, యువజన కాంగ్రెస్ నాయకులను ఉసి గొల్పి మా కార్యాలయం లో ఉన్న ఫర్నిచర్ ధ్వంసం చేయించడం సిగ్గుమాలిన చర్య అని ఘాటుగా విమర్శించారు. అదే విధంగా ఈ కాంగ్రెస్ ప్రభుత్వం మమ్మల్ని బయటకు వెళ్లకుండా హౌస్ అరెస్ట్‌లు చేయించటం మీ చేతకాని పరిపాలనకు నిదర్శనమని ఘాటుగా విమర్శించారు. మా కార్యకర్తలను నాయకులను అరెస్ట్ చేయించి చాలా పెద్ద తప్పు చేసావని ప్రజలందరూ గమనిస్తున్నారని రాబోయే రోజుల్లో కాలమే సమాధానం చెబుతుందని అన్నారు. నీకు, దమ్ము ధైర్యం ఉంటే మేము అడిగిన ప్రశ్నలకు కౌంటర్ గా సమాధానం చెప్పాలి కాని దాడులకు ఉసిగొల్పడం నీ పరాకాష్టకు నిదర్శనమని అన్నారు. అదే విధంగా దాడులు బరాబ్బర్ చేస్తామని బాహటంగా మాట్లాడ్డం మంచి పద్దతి కాదని హితవు పలికారు. ఇంకెన్నాళ్లు ఉంటుంది. మీ స్కామ్ గ్రేస్ సర్కార్ నువ్వు ఎన్ని రోజులు ఉంటావని ప్రశ్నించారు. ఎప్పటికైన వచ్చేది బి ఆర్ఎస్ ప్రభుత్వమే అది గుర్తు పెట్టుకో అప్పుడు ని పరిస్థితి ఏంటో ఒక్కసారి ఊహించుకో అని అన్నారు. ఇక ముందు మా కార్యాలయాల పై కాని మా కార్యకర్తల జోలికి గాని నాయకుల జోలికి వస్తే గాని ఊరుకునే ప్రసక్తే లేదని హెచ్చరించారు. పోలీస్ శాఖ వారు కార్యాలయం పై దాడి చేసిన ఎన్ ఎస్ యు ఐ యువజన కాంగ్రెస్ నాయకుల పై పీడీ యాక్ట్ లు నమోదు చేయాలనీ డిమాండ్ చేశారు.

# క్రీడల్లో గెలుపు ఓటములు సహజం

### ముగిసిన కత్రం ప్రీమియర్ లీగ్ 3 క్రికెట్ పోటీలు

### క్రీడల అభివృద్ధికి కత్రం శ్రీకాంత్ రెడ్డి చేస్తున్న కృషి అభినందనీయం

### కోదాడ మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్ రావు



**కోదాడ టౌన్, జనవరి 13 (ప్రజా జ్యోతి ):** క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని కోదాడ మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్ రావు అన్నారు. సోమవారం కోదాడ పట్టణ పరిధిలోని కటకొమ్ముగూడెం రోడ్డులో ఉన్న మైదానంలో కత్రం చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో నిర్వహించిన కోదాడ నియోజకవర్గస్థాయి ప్రీమియర్ లీగ్ 3 పోటీలో విజేతలకు కత్రం శ్రీకాంత్ రెడ్డితో కలిసి బహుమతులను అందజేసి మాట్లాడారు. క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని ఓటమి విజయానికి నాంది కావాలన్నారు. కోదాడలో స్టేడియం ఏర్పాటుకు తన వంతు తప్పక కృషి చేస్తా అన్నారు. కోదాడ ప్రాంతంలో క్రీడల అభివృద్ధికి కత్రం శ్రీకాంత్ రెడ్డి చేస్తున్న కృషి అభినందనీయం అన్నారు. ఐదు రోజులపాటు నిర్వహించిన ఈ ప్రీమియర్ లీగ్ లో నియోజకవర్గ వ్యాప్తంగా మొత్తం 30 టీములు పాల్గొనగా ప్రథమ ద్వితీయ తృతీయ స్థానాల్లో నిలిచిన వారికి బహుమతులతో పాటు నగదు ప్రోత్సాహకన్ని అందజేశారు. ప్రథమ స్థానం మస్తాన్ 11 కోదాడ జట్టు నిలవగా ద్వితీయ స్థానం సోమేష్ 11 టీం కోదాడ, తృతీయ స్థానం అనంతగిరి మండలం కిష్టాపురం గ్రామం కత్రం టీంలు విజేతలుగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మహబూబ్ జానీ, ఎంఈఓ సలీం షరీఫ్, కత్రం కిరణ్ కుమార్ రెడ్డి, ముడియాల సత్యనారాయణ రెడ్డి, ముడియాల బాబి, సి సి రెడ్డి హెచ్ఎంఆన్ జ్యోతి ఈదుల కృష్ణయ్య, ముత్తవరపు రామారావు, చింతా మాధవరెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.

# సౌత్ జోన్ చెన్నై క్రికెట్ కు ఎంపికైన కొర్ర సాయిరాం

### సంస్థాన్ నారాయణపురం మండలం వెంకంభావి తండాకు చెందిన కొర్ర సాయిరాం

### సన్మానించి ఆర్థిక సహాయం చేసిన స్ఫూర్తి విద్యాసంస్థల చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్



**సంస్థాన్ నారాయణపురం, జనవరి 13, (ప్రజాజ్యోతి ):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం వెంకంభావి తండా గ్రామానికి చెందిన గిరిజన యువకుడు కొర్ర సాయిరాం చెన్నై సౌజోన్ క్రికెట్ కు ఎంపిక అయినందుకు స్ఫూర్తి విద్యాసంస్థల చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్, అభినందించారు. సోమవారం భోగి పండుగ ను పురస్కరించుకొని మండల కేంద్రంలో సాయంత్రం కుర్ర సాయిరాంను శాలువాతో సన్మానించి 5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రాపర్తి సురేష్ గౌడ్ మాట్లాడుతూ విద్యార్థులు యువకులు చదువుతో పాటు క్రీడలలో ఉన్నత స్థానానికి ఎదగాలని సూచించారు. కొర్ర సాయిరాం గిరిజన తండాలో పుట్టి సరియైన వసతులు లేకున్నా పట్టుదలతో క్రికెట్లో రాణించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. కు గ్రామము నుంచి చెన్నై సౌజన్ క్రికెట్ కు క్రీడాకారునిగా ఎంపికవడం అభినందనీయమన్నారు. ఇలాంటి యువకులు మరింత మంది క్రీడలపై దృష్టిసారించి వెలుగులోకి రావాలని కోరారు. కార్యక్రమంలో వివేకానంద యువ కేంద్రం అధ్యక్షుడు రాపర్తి వెంకటేష్ గౌడ్, వివిధ పార్టీల నాయకులు, యువకులు నీళ్ల లింగస్వామి, సూరపల్లి వెంకటేష్, నీళ్ల శ్రీధర్, దోర్నాల శ్రీను, రాసాల యాదయ్య, పాలకొర్ల యాదయ్య, టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు లారీ బిక్షం, కార్యదర్శి ఎడ్ల సత్తయ్య, రాసాల వెంకటేష్, పాశం రాములు, తండా వెంకటేష్, వీరమల్ల వెంకటేష్, ఉప్పల శ్రీను, చెలివేరు బుగ్గ రాములు, దూసరి శ్రీను, పేరే రమేష్, చిలువేరు శంకర్, నీళ్ల నాగరాజు, రాపర్తి నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# మోటార్ సైకిళ్ళు దొంగ అరెస్ట్

### రెండు కేసుల్లో,రెండు మోటార్ సైకిళ్ళ దొంగతనం – ఎస్ఐ చలికంటి నరేష్



**గరిడేపల్లి, జనవరి 13(ప్రజా జ్యోతి ):** మోటార్ సైకిళ్ళు దొంగతనం చేస్తున్న వ్యక్తి అరెస్టయిన సంఘటన సూర్యాపేట జిల్లా గరిడేపల్లి పోలీస్ స్టేషన్ లో నమోదు అయ్యింది. ఎస్ఐ చలికంటి నరేష్ తెలిపిన వివరాల ప్రకారం కీతవారిగూడెం గ్రామానికి చెందిన దండుగుల జాన్ తండ్రి రాములు అను వ్యక్తి ఈ నెల 07న అదే గ్రామానికి చెందిన మీ సేవ ముందు పార్క్ చేసిన ఉన్న బైక్ ని దొంగతనం చేశాడన్నారు. ఆ కేసు దర్యాప్తులో భాగంగా పోలీస్ సిబ్బంది అప్రమత్తమై నిఘా ఉంచామన్నారు. సోమవారం కీతవారిగూడెం గ్రామంలో పెట్రోలింగ్ చేస్తుండగా పోలీస్ వారిని గమనించి అనుమానాస్పదంగా ఉన్న సదరు వ్యక్తి ఆపి ఉన్న బైక్ ను అక్కడే వదిలేసి తప్పించుకోవాలని ప్రయత్నించగా అదుపులోకి తీసుకొని విచరించగా అదే రోజు కోదాడ పట్టణంలో కూడా పార్క్ చేసిన మోటార్ సైకిల్ ని దొంగతనం చేసినట్లు నేరస్తుడు తెలిపాడన్నారు. అతనిని అరెస్టు చేసి గరిడేపల్లి, కోదాడ పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## అనుమానాస్పద స్థితిలో మహిళ మృతి



**గరిడేపల్లి, జనవరి 13(ప్రజా జ్యోతి ):** అనుమానాస్పద స్థితిలో మహిళ మృతి చెందిన సంఘటన సోమవారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల పరిధిలోని ఎల్బీనగర్ గ్రామంలో జరిగింది. స్థానిక ఎస్ఐ చలికంటి నరేష్ తెలిపిన వివరాల ప్రకారం నేరేడుచర్ల మండల కేంద్రంలోని శివాజీ నగర్ కు చెందిన నందిపాటి శోభ(32) కు 2011లో సూర్యపేట పట్టణానికి చెందిన రాజుతో వివాహం జరిగింది. 2015వ సంవత్సరంలో భార్యభర్తల మధ్య మనస్పర్ధలు రావడంతో శోభ నేరేడుచెర్లలో ఉంటూ కూలీ పనులు చేస్తూ జీవనం కొనసాగిస్తుంది. ఈ క్రమంలో గరిడేపల్లి మండలం పొనుగోడు గ్రా మానికి చెందిన మోదుగు మధుతో పరిచయం ఏర్పడగా వారిద్దరు గరిడేపల్లి మండలంలోని యల్.బీ.నగర్ లో గత రెండు నెలల నుండి ఉంటున్నారు. నందిపాటి శోభ ఆదివారం అనుమానాస్పదంగా మృతి చెందినదని ఆమె తండ్రి పిడమర్తి వెంకటయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు యస్ఐ తెలిపారు. కాగా శోభకు ఇద్దరు కుమారులు కలరు.

## సంక్రాంతి ప్రజలకు సుఖసంతోషాలు ఇవ్వాలి

### – ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు

### – కాంగ్రెస్ పార్టీ నాయకుడు వరకాంతం జంగారెడ్డి



**చౌటుప్పల్ జనవరి 13 ( ప్రజా జ్యోతి ):** ప్రజల జీవితాల్లో సంక్రాంతి సుఖ సంతోషాలు నింపాలని కాంగ్రెస్ పార్టీ నాయకుడు వరకంతం జంగారెడ్డి ఆకాంక్షించారు. దేవలమ్మనాగారంలో సోమవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రజలు సిరి సంపదలతో, భోగ భాగ్యాలతో తులతూగాలన్నారు. సంక్రాంతి పండగను ఆనందంగా జరుపుకోవాలన్నారు. దేవలమ్మనాగారం ప్రజలకు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు, నాయకులకు సంక్రాంతి, కనుమ పండుగ శుభాకాంక్షలు తెలిపారు

## మండల ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు



**హాలియా, జనవరి 13(ప్రజా జ్యోతి )** అనుముల మండలం ప్రజలందరికీ సంక్రాంతి కనుమ శుభాకాంక్షలు అనుముల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కుందూరు వెంకటరెడ్డి తెలిపారు. ప్రజలందరూ సుఖ సంతోషాలు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. సూర్యుడు మకర రాశిలోకి ప్రవేశంతో ప్రారంభమయ్యే సంక్రాంతి ప్రజల్లో వెలుగులు నిండి సుఖసంతోషాలతో జీవించాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సంక్షేమ పథకాలు ఇందిరమ్మ ఇండ్లు పేదవారికి అందుతాయని పేర్కొన్నారు. కుటుంబ సభ్యులు బంధుమిత్రులతో ఆనందోత్సవాల మధ్య పండుగా జరుపుకోవాలన్నారు.

## ఘనంగా ధనుర్మాస కళ్యాణం మహోత్సవం



**చిట్యాల, జనవరి 13, ప్రజాజ్యోతి** చిట్యాల మండల పరిధిలోని వట్టిమర్తి గ్రామం లో అనాదిగా వెలసియున్న శ్రీ వారిజాల వేణుగోపాల స్వామి వారి ధనుర్మాస కళ్యాణం ఆలయ చైర్మెన్ నర్రా మోహన్ రెడ్డి వారి ధర్మపత్ని స్థానిక మార్కెట్ కమిటీ చైర్మన్ వినోదమ్మ మరియు అశేష భక్త జనుల జయ జయ ద్వానుల మధ్య ఘనంగా నిర్వహించారు, ఈ కళ్యాణానికి నగరికల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ధర్మ పత్ని పుష్ప తలంబ్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు ఆలయ అర్చకులు భీష్మ చారీ, శ్రీనివాస శర్మ, నరసింహా చార్యులు, కాలేశ్వరాచార్యులు బృందం ముందుగా గణపతి పూజ స్వస్తి వాచకం ,స్వామి వారికి అభిషేకం అలంకరణ హోమం నిర్వహించారు, అనంతరం అన్నదానం నిర్వహించారు.

## ఉద్యోగస్తులకు కేరాఫ్ గా లావుడి తండా

### తండా నుండి 150 మంది ప్రభుత్వ ఉద్యోగులు

### సంక్రాంతి సందర్భంగా ఆత్మీయ సమ్మేళనం



**మిర్యాలగూడ, జనవరి 13, (ప్రజాజ్యోతి ):** మిర్యాలగూడ మండలంలోని మారుమూల తండా 'లావుడి తండా' ఇప్పుడు ఆ గ్రామం విద్యావంతులకు, ఉద్యోగస్తులకు కేరాఫ్ గా మారింది... ఆ చిన్న తండా నుండి 150 మంది తెలుగు రాష్ట్రాలలో వివిధ ప్రాంతాలలో ఉద్యోగులుగా పనిచేస్తున్నారు. సంక్రాంతి పర్వదినం సందర్భంగా సోమవారం ఆత్మీయ సమ్మేళనాన్ని ఏర్పాటు చేశారు. శ్రీనివాస్ నగర్ లోని కె ఎస్ ఏ ఫంక్షన్ హాల్ లో 150 కుటుంబాలు కలుసుకొని ఆత్మీయంగా పలకరించుకున్నారు. చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ ఆనంద డోలికల్లో ఓలలాడారు. ఈ సందర్భంగా లావుడి తండా ఉద్యోగుల సంఘం అధ్యక్ష కార్యదర్శులు జగన్ కోట వరలక్ష్మి డాక్టర్ బాలాజీ లు మాట్లాడుతూ పుట్టిన గ్రామానికి, చదువుకున్న పాఠశాలకు మేలు చేయాలనే లక్ష్యంతో అనేక కార్యక్రమాలు చేపట్టామన్నారు. కరోనా సమయంలో బాధితులకు కిట్ లు పంపిణీ చేయడం, ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు ఆర్థిక సహాయం చేయటం, పాఠశాల అభివృద్ధికి సహాయం చేయడం జరుగుతుందన్నారు. గ్రామాభివృద్ధికి ముందు ముందు మరిన్ని కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్ఐసి ఆఫీసర్ చందు, ఏఎస్ఐ విజయ్ కాంత్, డాక్టర్లు లింగరాజు, చౌహన్, గోవిందు, సైదా, రాజా, భగవాన్ నాయక్, భూపతి, చీనా తదితరులు పాల్గొన్నారు.

## సంక్రాంతి క్రీడలు ప్రారంభం



*చిట్యాల, జనవరి 13, ప్రజా జ్యోతి*

మండలం వెలిమినెడు గ్రామంలో డివైఎఫ్ఐ మరియు ఎస్ ఎఫ్ ఐ ఆద్వర్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా కబడ్డీనీ ప్రారంభోత్సవంలో పాల్గొని సిపిఎం పార్టీ నాయకులు దేశ బోయిన నరసింహ ప్రారంభించారు. మాట్లాడుతూ క్రీడలు యువతి యువకులలో మానసికల్లా సానీ క్రీడా నైపుణ్యాలు పెంపొందిస్తాయని వేలిమినేడు గ్రామంలో ప్రతి సంక్రాంతికి ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ క్రీడలను నిర్వహిస్తున్న విద్యార్థి యువజన నాయకులను అభినందించారు ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు బొంతల చంద్రారెడ్డి నాతి వెంకటరామయ్య సొర కాయ మోహన్ రెడ్డి ఆరూరి శీను నెల్లికంటి నరసింహ నాతి కిరణ్ పంది మరి గోలి సాయికిరణ్ కూరాకుల బాలు అంతటి ఆది ఆరూరి ప్రణీత్ పాల్గొన్నారు.

## జిల్లా ప్రజలకు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు

### బోగరి రామకృష్ణ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్మెంట్ జిల్లా సెక్రెటరీ



*నల్గొండ, జనవరి 13 (ప్రజా జ్యోతి)*

జిల్లా మరియు తెలంగాణ రాష్ట్ర ప్రజలందరు ప్రశాంతతను, ఆనందాన్ని మరియు విజయాన్ని అందించాలని కోరుకుంటూ. నల్లగొండ జిల్లా ఎస్సీ డి పార్ట్మెంట్ తరపున సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తూ ప్రజలందరూ జీవితాల్లో సరికొత్త కాంతులు నింపాలని అందరూ ఆయురారోగ్యాలతో అష్టైఐశ్వర్యాలతో సుఖసంతోషాలతో ల ప్రజలకు మేలు జరగాలని రైతులు ప్రశాంత వాతావరణంలో అందరూ కలిసి మెలిసి సంతోషంగా పండుగను జరుపుకోవాలని ఆకాంక్షించారు.

## బిజెపి పాలకీడు మండల పార్టీ అధ్యక్షుడిగా రామావత్ నరి నాయక్



*పాలకవీడు, జనవరి (ప్రజా జ్యోతి ):*

పాలకీడు మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులుగా రామావత్ నరి నాయక్ ఎన్నికయ్యారు. భారతీయ జనతా పార్టీ స్టేట్ డిసిప్లినరీ కమిటీ సభ్యులు నాగురావ్ నామాజీ ఆధ్వర్యంలో ఎంపిక చేసినట్లు నూతనంగా ఎన్నికైన నారీ నాయక్ తెలిపారు. తనపై ఉంచిన ఈ బాధ్యతను శక్తి వంచన లేకుండా కృషి చేసి పార్టీ బలోపేతానికి పాటుపడతానని ఆయన తెలిపారు. నా ఈ ఎన్నికకు సహకరించిన జిల్లా పార్టీ అధ్యక్షులు బొబ్బ భాగ్యరెడ్డి, మాజీ శాసనసభ్యులు శానంపూడి సైదిరెడ్డి, బిజెపి స్టేట్ నాయకురాలు చల్లా శ్రీలత రెడ్డి లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్బంగా పాలకీడు మండల సీనియర్ నాయకులకి ప్రత్యక్షంగా తనకు సహకరించిన ప్రతి ఒక్కరికి హృదయపూర్వక నమస్కారాలు తెలిపి నమ్మకానికి వమ్ము చేయకుండా రాష్ట్ర పార్టీ జిల్లా పార్టీ ఆదేశాలను పాటిస్తూ ప్రజల పక్షాన ప్రజా సమస్యలపై పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు.

## అన్ని రంగాల్లో రాణిస్తున్న నారీమణులు: బట్టుపల్లి అనూరాధ





*భువనగిరి, జనవరి 13 (ప్రజాజ్యోతి )*

భువనగిరి జిల్లా కేంద్రంలోని భువనగిరిలో అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా ) పట్టణ కమిటీ ఆధ్వర్యంలో బహర్ పేటలో అమరజీవి కామ్రేడ్ బట్టుపల్లి శ్రీనివాస్ ఉదయగిరి శ్రీనివాస్ జ్ఞాపకార్థం ప్రతి సంవత్సరం ముగ్గుల పోటీ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్య క్రమానికి ముఖ్యఅతిథిగా ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి బట్టుపల్లి అనురాధ విచ్చేశారు. వారు మాట్లాడుతూ కామ్రేడ్ బట్టుపల్లి శ్రీనివాస్ గారు పేద ప్రజల సమస్యలపై రేషన్ కా ర్డుల కోసం, పెన్షన్లు, ఇంటి స్థలాలు కో సం అలుపెరుగని పోరాటం చేసిన వ్య క్తి. కామ్రేడ్ ఉదయగిరి శ్రీనివాస్ గారు ఐలు నాయకునిగా అనేక సమస్యలపై పోరాటం చేశారని అన్నారు మహిళ లు వంటింటికే పరిమితం కాకుండా పు రుషులతో సమానంగా అన్ని రంగాల్లో రాణిస్తూ తమ ప్రతిభను సామర్థ్యాలను ప్రదర్శిస్తూ ఉన్నత స్థానాలను చేరుకుంటున్నారని అన్నారు. ప్రభుత్వాలు అనుసరిస్తున్న అసమర్థ ప్రజా వ్యతిరేక విధానాలపై మహిళలంతా సంఘటితమై ఐక్యంగా పోరాడాలని అన్నారు. ఈ కార్యక్రమానికి న్యాయనిర్ణేతలుగా ఉదయగిరి సుజాత, దండు ధనలక్ష్మి విచ్చేశారు. ఈ కార్యక్రమం లో ఐద్వా రాష్ట్ర కమిటీ సభ్యురాలు కల్లూరి నాగమణి, ఐద్వా పట్టణ ఉపాధ్యక్షురాలు గంధ మల్ల బాలమణి పట్టణ నాయకురాలు అంబటి లలిత ఈ ముగ్గుల పోటీ కార్యక్రమంలో మొదటి బహుమతి సాధించిన బండారు యాదమ్మ, ద్వితీయ బహుమతి ఆడపు చందన, తృతీయ బహుమతి దండు రేవతి సాధించడం జరిగింది. బా హర్ పేట కాలనీవాసులు జయశ్రీ, భావన, కల్పన, రామ లక్ష్మి రాణి, సంధ్య, నీరజ, సురభి అను రాధ, ఆకాం క్ష, అభిజ్ఞ, దీక్షిత, హారిక, లలిత తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గోదారంగనాథ స్వామివార్ల కళ్యాణ వేడుకలు

*మిర్యాలగూడ, జనవరి 13, ( ప్రజాజ్యోతి ):*

ధనుర్మాస వేడుకల్లో భాగంగా మిర్యాలగూడ పట్టణంలోని రైల్వే కాలనీ శ్రీ సాయి దత్త ఆశ్రమం అష్టలక్ష్మి మందిరంలో సోమవారం గోదాదేవి, రంగనాథ స్వాముల కళ్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఆగమ శాస్త్ర నియమాలతో కళ్యాణ ఘట్టాన్ని కనుల పండుగ నిర్వహించారు. అనంతరం ఉత్సవ విగ్రహాలను పూలతో అలంకరించి ఊరేగింపు చేపట్టారు. పట్టణం, పరిసర ప్రాంతాల నుంచి మహిళలు తరలివచ్చి తిరుప్పావై పారాయణ చేశారు. స్వామివార్ల తీర్థప్రసాదాలు స్వీకరించారు. రేగట్ట విక్రం, సుకన్య దంపతుల ఆధ్వర్యంలో భక్తులకు అన్నప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో ఆలయ అధ్యక్షుడు గుండా శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు ప్రతాప్, ప్రధాన కార్యదర్శి నరేందర్, కోశాధికారి మట్టయ్య, జానకి రాముడు, శ్రీనివాస బాబు, పద్మ, సీత, భవాని, కళ్యాణి, తదితరులు పాల్గొన్నారు.



## వైభవంగా గోదాదేవి కళ్యాణం



*మఠంపల్లి జనవరి 13 ప్రజా జ్యోతి*

మఠంపల్లి మండలం మట్టపల్లి మహక్షేత్రములో ధనుర్మాసము సందర్భముగా గోదాదేవి అమ్మవారికి మాసము మొత్తము తిరుప్పావై సేవా కాలము ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమములో భాగముగా సోమవారము ఉదయం గం||9-00లకు దేవస్థాన అర్చక స్వాములచే వేదమంత్రాలతో శాస్త్రోత్తముగా శ్రీ గోధాదేవి కళ్యాణం అత్యంత వైభవముగా నిర్వహించబడినది. ఇట్టి కళ్యాణములో పాల్గొన్న దంపతులు శీతిరాజు ఫణికుమార్, కొండల్ స్వామి, యమ్. సైదయ్య, యమ్. శ్రీరామ్, బి. చౌదర్రెడ్డి, ప్రవీణ్, సతీష్కుమార్ వారలు పాల్గొన్నారు. తదనంతరం భక్తులకు ప్రసాదము వితరణ చేయడం జరిగినది. ఇట్టి కార్యక్రమములో దేవస్థాన అనువంశిక ధర్మకర్త చెన్నూరు మట్టపల్లిరావు, విజయ్కుమార్ కార్యనిర్వహణాధికారి సిరికొండ నవీన్, దేవాలయ అర్చకులు సిబ్బంది భక్తులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

### ప్రమాద ఘటనలో మృతి చెందిన లింగయ్య



*చిలుకూరు జనవరి 13 (ప్రజా జ్యోతి ):*

ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన ఘటన చిలుకూరు మండల పరిధిలోని ముక్యల కాలువ వద్ద జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం హుజూర్నగర్ పట్టణ పరిధిలోని మాధవరెనిగూడెం గ్రామంకు చెందిన ఆకుల లింగయ్య (55) రోజువారి పనిలో భాగంగా గ్రామ సమీపానగల శ్రీ వెంకటేశ్వర ఇంజనీరింగ్ వర్క్స్ లో వాచ్మెన్ గా పనిచేస్తున్నాడు. ఈ క్రమంలో సోమవారం రాత్రి పని ముగించుకొని ఇంటికి నడుచుకుంటూ వెళ్తుండగా అదే వైపు నుండి కోదాడ నుండి హుజూర్నగర్ వస్తున్న బైక్ ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందిన. మృతుడు అల్లుడు కారింగులు జానకి రాములు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లుగా ఎస్సై సురభి రాంబాబు గౌడ్ తెలిపారు. మృతదేహంను శవ పరీక్ష నిమిత్తం కోదాడ ప్రభుత్వ వైద్యశాలకు తరలిస్తున్నట్లుగా తెలిపారు.

## రంగు రంగుల హరివిల్లులు.. రంగవల్లులు

*భూదాన్ పోచంపల్లి, జనవరి 13 ( ప్రజాజ్యోతి )*

సంక్రాంతి సంబరాలలో భాగంగా భూదాన్ పోచంపల్లి మండల వ్యాప్తంగా భోగి పండుగ పురస్కరించుకొని ఆడపడుచులు యువతులు వేకువజామున నుంచే రంగురంగుల ముగ్గులు వేసేందుకు ఉత్సాహం చూపారు. తెలుగు సాంప్రదాయాలను అద్దం పట్టేలా చేసుకునే పండుగ ఈ సంక్రాంతి మహోత్సవం. నానాటికి కనుమరుగవుతున్న సాంస్కృతి సాంప్రదాయాలు నేటి తరానికి తెలిపే విధంగా రంగవల్లులను తీర్చి దిద్దడంతో చూపర్ల మది పులకరించింది. మండలంలోని ఇంద్రియాల గ్రామంలో క్రాంతి యువజన సంఘం ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించి ఆడపడుచులకు బహుమతులు అందజేశారు.



